నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 20 అక్టోబర్ 2023 : పేజీలు 11

# శ్రీదేవి అలంకారంలో వాసవి మాత



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరులో అమ్మవారు శ్రీ శ్రీదేవి( తోటోత్సవం) అలంకారంతో భక్తుల దర్శమించారు. దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన దువ్వూరులో వెలిసి ఉన్న అమ్మవారి శాలలో ఐదవ రోజు గురువారం శ్రీ వాసవి కనికా పరమేశ్వరి దేవీ ఆలయ అర్చకులు గొల్లపిన్ని లక్ష్మీ నరసింహామూర్తి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, పూజా జపాదయం , చండి పారాయణం, మహానివేదన మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించి శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత మూలవిరాట్ సూక్త, శ్రీసూక్త ప్రకారంగా పంచామృత అభిషేకాలు, నూతన వస్త్ర లంకరణ, కనక

మిగతా 2లో

### వృత్తి వ్యాపారుల ఆర్థిక వృద్దే..

## "జగనన్న చేదోడు" లక్ష్యం

### -జిల్లా జేసీ, ఇంఛార్జ్ కలెక్టర్ జి. గణేష్ కుమార్



**కడప బ్యూరో మేజర్ న్యూస్:**ఎమ్మిగనూరు బహిరంగ సభ నుండి వర్చువల్ విధానంలో "జగనన్న చేదోడు" పథకం 4వ విడత లబ్ది మొత్తాన్ని విడుదల చేసిన ముఖ్యమంత్రి జిల్లాలో 16,158 మంది నాయీ బ్రాహ్మణ, రజక, టైలర్ల కుటుంబాలకు "జగనన్న చేదోడు" సాయం మొత్తం రూ.16.15 కోట్ల విడుదల షాపులున్న రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీ వృత్తి వ్యాపారుల ఆర్థిక అభివృద్దే.. లక్ష్యంగా.. రాష్ట్ర ప్రభుత్వం "జగనన్న చేదోడు" పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా జేసీ, ఇంఛార్జ్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 4వ విడత "జగనన్న చేదోడు" లబ్ది మొత్తాన్ని కంప్యూటర్ బటన్‌నొక్కి రూ.10 వేల మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ స్పందన హాలు నుండి జిల్లా జేసీ, ఇంఛార్జ్ కలెక్టర్ జి. గణేష్ కుమార్, జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి, జిల్లా బీసీ సంక్షేమ

మిగతా 2లో

### జగన్న ఆరోగ్య సురక్షతో

## ఆరోగ్యకర సమాజం

**అన్నమయ్య బ్యూరో మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పదుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. గురువారం అన్నమయ్య జిల్లా లోని రాయచోటి రూరల్ చెన్నముక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు తీరును, పలు విభాగాలను మందుల నిల్వలను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్దఎత్తున జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాలు జరుగుతున్నాయి. జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్లకు చూపించుకోవడం జరుగుతోంది. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి వైద్య శిబిరంలో ఏడు రకాల పరీక్షలు తప్పనిసరిగా చేస్తున్నారు. ఇందులో అనీమియా మధుమేహం రక్తపోటు కళ్ళ పరీక్షలు తదితరులు చేయడం జరుగుతుంది. స్పెషలిస్ట్ డాక్టర్లు, జనరల్



డాక్టర్లు, రెగ్యులర్ ప్రభుత్వ డాక్టర్లతో పరీక్షలు చేసి ఖరీదైన మందులు ఇస్తున్నారు. ప్రతి వైద్య శిబిరంలో తప్పనిసరిగా కంటి వైద్యులు ఉంటారు. ప్రతి వైద్య శిబిరంలో అవసరమైన వారికి దాదాపు 120 మంది వరకు కంటి అద్దాలు ఇస్తున్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ముగిసిన పిదప ఇంటింటికి ఏఎన్ఎం వచ్చి ఆరోగ్యశ్రీకి ఎవరెవరిని రెఫర్

మిగతా 2లో

### రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన

## రాచమల్లును విమర్శించే స్థాయి మీకు లేదు

### - కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రెండు సార్లు ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా గెలిచిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని విమర్శించే స్థాయి కౌన్సిలర్‌గా కూడా గెలవని టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డికి లేదని స్థానిక 4వ వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పదేపదే ఎమ్మెల్యే రాచమల్లు ను అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడని అసత్య ఆరోపణలు చేయడం, ప్రతి సారి సూటిగా ప్రశ్నిస్తున్నా అంటూ మాట్లాడటం సరి కాదన్నారు. ఈ అసాంఘిక కార్యక్రమాలన్నీ ఆయన ఇంట్లోనే వుండి ఎమ్మెల్యేను విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించడంలా వుందన్నారు. ప్రవీణ్ అబ్బ కోగటం

మిగతా 2లో

## సంక్షేమసారథికి సహకరిద్దాం

### -ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడే విధంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సహకరిద్దామని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురాగా ఫోన్ ద్వారా అధికారులతో చర్చించి పరిష్కరించగా మరిన్నింటిని ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డికి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలువురు నిరుద్యోగ యువత ఆర్టిపిలో స్థానిక ఎమ్మెల్యే మరియు ఎంపీ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తామంటూ పలువురిని మోసం చేయడం జరిగిందంటూ ఎంపీ దృష్టికి తీసుకురాగా అలాంటి అవకాశాలు ఏమీ లేవని దయచేసి ఇలాంటి వదంతులను నమ్మి నిరుద్యోగ యువత మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజలు మరియు వైకాపా తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగానికి పెద్దపీట

### -ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య,వైద్యం తోపాటు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే పి. రవీంద్ర నాథ్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన స్థానిక మైనార్టీ కాలనీలో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని అలాగే వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న లక్ష్యంతోనే ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.దీనికోసం రైతు భరోసా కేంద్రాలను తీసుకురావడం జరిగిందన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్నిరకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా రైతుకు సంబంధించిన భూమి మట్టి నమూనా మొదులుకొని రైతులకు కావలసిన నాణ్యమైన విత్తనాలు,పురుగు మందులు,

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
20 అక్టోబర్ 2023

## భారతీయ జనతా పార్టీ, తీర్థం పుచ్చు కున్న యువత



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంట్ జిల్లా ఆఫీసు నందు జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ప్రధాన కార్యదర్శి సురేష్ రాజు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ అధ్యక్షతన జిల్లా ఇంచార్జ్ చంద్రమౌళి మరియు రాష్ట్ర కార్యదర్శి నాగోతి రమేష్ నాయుడు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో యువ న్యాయవాది తోట ధీరజ్ కుమార్ వారి సహచర మిత్రులు బంధువులు భారీ ఎత్తున బిజెపి పార్టీలో చేరదలిచి తాళ్లపాక నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్ అండ్ బి బంగ్లా వద్దగల అంబేద్కర్ గారికి అల్లూరి సీతారామరాజు గారికి విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీగా వచ్చి రాజంపేట జిల్లా పార్టీ ఆఫీసుకు చేరారు. వారిని సాదరంగా ఆహ్వానించి భారతీయ జనతా పార్టీ కండువా వేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పేదలకు, యువతకు, కార్మికులకు, కర్షకులకు, చేతి వృత్తుల వారికి అందించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం జిల్లా స్థాయి అసెంబ్లీ కన్వీనర్లు తో, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు జిల్లా ఇంచార్జ్ చంద్రమౌళి వివిధ బాధ్యతలు కలిగిన జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు యువకులు ప్రజలు హాజరై సభను జయప్రదం చేయడం జరిగింది.

## భూమి ఆక్రమించారంటూ కలెక్టర్ కు ఫిర్యాదు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** తమ భూమి ఆక్రమించారు అంటూ వీరబల్లి మండలం నీలవాండ్లపల్లి కు చెందిన ముదిని నరసింహులు గురువారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తమ భూమి కింద తాము సాగు చేసుకుంటుండగా తమ గ్రామానికి చెందిన చెన్నూరు రామయ్య సోమవరం వడ్డిపల్లి కు చెందిన రెడ్డెప్ప లు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని ఇది వరకే తాసిల్దార్ కు స్పందనలో కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితులు వాపోతున్నారు. 787/27 సర్వే నంబర్ కింద సుమారు ఎకరా పైగా వారు ఆక్రమించుకొని తమకు తమపై దౌర్జన్యానికి వస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తమ భూమి తమకు ఇప్పించాలంటూ వారు వాపోతున్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష

**-పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే వైయస్సార్సీపి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారం పులివెందుల పట్టణం లో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం నగరిగుట్ట,బాకరపురం అర్బన్ హెల్త్ సెంటర్స్ నందు జరిగిన వాటిలో బాకరపురంలో చాలా మందికి పరీక్షలు చేసి వారికి మందులు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమములో చైర్మన్ డా వి వరప్రసాద్,హాఫీజుల్లాహ్,మునిసిపల్ వార్డ్ కౌన్సిలర్లు, కమిషనర్ నరసింహ రెడ్డి ,సానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్, కౌన్సిలర్ కోడి రమణ పార్నపల్లి కిషోర్ పురుషోత్తం డేనియల్ కోఆప్షన్ చంద్రమౌళి జేసి ఎస్ఇంచార్జ్ చంద్రమౌళి, గృహసారథులు మరియు ఇందులో వివిధ రకాల జబ్బులకు సంబంధించిన డాక్టర్ ఏ ఎన్ ఏంలు, ఆశ వర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు పాల్గొనడం జరిగింది

## అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండలపరిధి లోని ఎరువుల డీలర్ల మరియు రైతు భరోసా కేంద్రాలలో తగినంత డిఎపి, యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువులు వున్నాయని మండల వ్యవసాయా ధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. గురువారం మండలపరిధిలోని ఎరువుల దుకాణాల తో పాటు రైతు భరోసా కేంద్రాలనుపరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతు రైతులకు అవసరమైన డి ఏపి,యూరియా కాంప్లెక్స్ ఎరువులు సీజన్ కు సరిపడావుండటం తోపాటు ఇంకా అదనంగావున్నట్లుక్షేత్రస్థాయిలో గుర్తించడమైం దన్నారు. ఎరువుల లభ్యతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏపంటకు ఎంతమోతాదులో ఎరువుల వాడకం తోపాటు, ఇతర సహాయ, సూచనాలకోసం సంబంధిత రైతు భరోసా కేంద్ర సహాయకులను సంప్రదించాలని ఆయనపేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలలో స్పిక్ డిఏపి, యూరియా, 20- 20ం013, 14-35-0,28-28-0, 16-0-20, తదితర రకాల ఎరువులు నీలాపురం, చిన్న సింగన పల్లె, చల్లబసయపల్లె, గుడిపాడు, అన్నపు శాస్త్రి పల్లె, ఎర్రబెల్లి, పెద్దజోన్నవరం, కృష్ణం కలయ పల్లె, ఇడమడక, జిల్లెల్ల,కానగూడూరు తదితర ఆర్ బి కె లలో ఉన్నాయని అమర్నాథ్ రెడ్డి తెలిపారు.



## శ్రీదేవి అలంకారంలో వాసవి మాత

**(మొదటి పేజీ తరువాయి)**భూషణ పుష్పమాల అలంకరణ నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. అనం తరము ఉభయ దారుల ఆధ్వర్యంలో అమ్మవారికి అష్టోత్తర, సహస్రనామ కుంకుమా ర్చన, నివేదన, మహామంగళహారతి సమర్పించడం జరిగింది. నవ రాత్రుల సందర్భంగా గ్రామం లోని ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అర్చకులు నిర్వహించే పూజా కార్యక్రమాలను తనివి తీరా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి లోకమంతా సస్యశ్యా మలంగా శ్రీదేవి (తోటోత్సవం)అలంకారంలో గజపీఠాన్ని అలంకరించి చిరునవ్వులు చిందిస్తున్న శ్రీ వాసవిమాత ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో ప్రజలందరూ వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి గీతాలనుభక్తితో ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయమంతా వాసవి మంత్రంతో మార్మో గింది. నవరాత్రుల్లో 5వరోజు సందర్భంగా రాత్రి వాసవి కన్యకా పరమేశ్వరి మాత శ్రీదేవి(తోటోత్సవం)అలంకారంలో ప్రత్యేక ఆకర్షణ లో చిరునవ్వులు చిందిస్తూ ముగ్ధమనోహర రూపంలో ఆలయా నికి వచ్చిన భక్తులను కటాక్షించింది. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసా దాలు అందజేసినట్లు ఆలయకమిటీ చైర్మన్ లింగం పట్టాభిరామయ్య తెలిపారు.

## వృత్తి వ్యాపారుల ఆర్థిక వృద్ధే.."జగనన్న చేదోడు" లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**శాఖ అధికారి డా.వి.బ్రహ్మయ్య లతోపాటు.. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర పూసర్ల, కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ కుమారి, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ టి.పి.వెంకట సుబ్బమ్మ, రాష్ట్ర ఈడీగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, ఎపిటీడీసీ డైరెక్టర్ ఎల్. జయన్నలు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం స్థానిక విసి హాలులో.. "జగనన్న చేదోడు" పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా.. షాపులున్న 16,158 మంది నాయీ బ్రాహ్మణ, రజక, టైలర్ల కుటుంబాలకు 4వ విడతగా మంజూరయిన రూ.16,15,80,000 ల మెగా చెక్కును గౌరవ అతిధులతో కలిసి.. జిల్లా జేసీ, ఇంఛార్జ్ కలెక్టర్ జి. గణేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడి లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా.. జిల్లా జేసీ, ఇంఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ... అర్హత ఉన్న ప్రతి చివరి వ్యక్తికి కూడా "జగనన్న చేదోడు" పథకం ద్వారా లబ్ది చేకూరలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యం అన్నారు. షాపులుండి చిన్నపాటి, వృత్తిపరమైన వ్యాపారాలు చేసుకునే బలహీన వర్గాలైన నాయీ బ్రాహ్మణ, రజక, టైలర్ల కుటుంబాలు.. కోవిడ్ లాక్ డౌన్ సమయంలో ఆర్థికంగా నలిగిపోయిన పరిస్థితులు గమనించమన్నారు. అలాంటి సమయంలో ప్రభుత్వం అమలు చేసిన "జగనన్న చేదోడు" పథకం ద్వారా అందజేసిన రూ.10 వేల మొదటి, రెండవ విడత సాయం కోవిడ్ విఫత్కర సమయంలో వారికి ఎంతో ఉపకరించిందన్నారు. ఆ పరిస్థితులను అధిగమించి.. ప్రస్తుతం నాలుగవ విడత సాయాన్ని కూడా ప్రభుత్వం అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి డా.వి.బ్రహ్మయ్య మాట్లాడుతూ.. 2023-24 ఆర్థిక సంవత్సరానికి "జగనన్న చేదోడు" పథకం మూడవ విడత సాయం ద్వారా.. జిల్లాలో షాపులు ఉన్న 16,158 మంది టైలర్లు, రజకులు, నాయి బ్రాహ్మణుల కుటుంబాలు లబ్ది పొందాయన్నారు. వీరందరికీ కలిపి మొత్తం రూ.16.15 కోట్ల సాయం అందిందన్నారు. ఇందుకోసం వాలంటీర్ల ద్వారా ఇంటింటి సర్వే చేయించి.. రాజకీయాలు, పార్టీలకతీతంగా అర్హులైన నాయీబ్రాహ్మణులు, రజకులు, టైలర్లను లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఏవైనా ఇబ్బందులు కారణంగా ప్రస్తుతం లబ్ది పొందలేని వారు ఉంటే.. సచివాలయ వాలంటీర్ల ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని, సంబందిత వివరాల కోసం జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో కూడా సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి మనోజ్ కుమార్, బిసి సెల్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, బీసీ కార్పొరేషన్, బిసి సంక్షేమ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బందితో పాటు.. లబ్దిదారులయిన నాయీ బ్రాహ్మణులు, రజకులు, టైలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాచమల్లును విమర్శించే స్థాయి మీకు లేదు

**(మొదటి పేజీ తరువాయి)** వీరారెడ్డి నాటు సారా అమ్మే వాడని, ప్రవీణ్ తండ్రి ప్రతాపరెడ్డి కల్తీ మద్యం విక్రయించేవాడని, మనోరంజనీ అంబూజ్మెంట్ పార్క్ నిర్వహించి డబ్బులు సంపాదించే వ్యక్తి , అధిక వడ్డీలతో ప్రజలను ఇబ్బంది పెట్టారని, మట్కా కూడా వారింట్లో వారే నిర్వహించే వారని విమర్శించారు. ఈ కార్యక్రమాలు ప్రవీణ్ కుటుంబ సభ్యులు చేశారని తాను ఎక్కడైనా ప్రమాణం చేస్తానని, చేయలేదని ప్రవీణ్ ప్రమాణం చేయగలడా అని సవాల్ విసిరారు. టిబి రోడ్డు లో దుమ్ము లేస్తోందని ప్రవీణ్ పేర్కొన్నారని, అక్కడ పైప్ లైన్ వర్క్ జరిగే విషయం ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. సివిల్ ఇంజనీర్ అయిన ప్రవీణ్ పైప్‌లైన్‌వర్క్ జరిగిన తరువాత మరమ్మత్తులు వస్తాయేమో అనే అలాగేవుంచారని, త్వరలోనే పరిష్కరిస్తారని వివరించారు. శాంతియుతంగావున్న ప్రొద్దుటూరులో రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసి ప్రవీణ్ ఓట్లకోసం లబ్ధిపొందాలని చూడటం అవివేకమన్నారు. ఇకనైనా ప్రవీణ్ పద్ధతి మార్చుకొని, హుందాగా ప్రవర్తించాలని హితువు పలికారు. ప్రవీణ్ ప్రశ్నలు వేస్తే, తాము కూడా ప్రశ్నలతోనే స్పందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పుల్లారెడ్డి,కె కె, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు మండలంలో విషాద ఘటన



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మండలం గంజికుంట గ్రామంలోని పాములేటి రాజా, పాములేటి నాగలక్ష్మివారికి ముగ్గురు సంతానం వారిలో పెద్ద కుమార్తె గోవిందు లక్ష్మి, రెండోకుమారుడు నాగేంద్రకుమార్, మూడో కుమారుడు రాజేష్ కలరు. ఉదయం 8:30 గంటల సమయంలో వ్యవసాయ నిమిత్తం పొలానికి నీరు కట్టడానికి వెళ్లడం జరిగింది మోటర్ షార్ట్ సర్క్యూట్ అయ్యి బాడీ కాలిపోవడంతో సమాచారం అందుకున్న గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వగా 108 లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నాగేంద్ర కుమార్ మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా రాజేష్‌కు సమాచారం అందాగా రాజేష్ హుటాహుటిన హైదరాబాద్ నుండి గంజికుంటకు బయలుదేరి అతివేగంతో రావడంతో మార్గమధ్యంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి స్పాట్లోచనిపోవడం జరిగింది. షాద్నగర్ పోలీసులు రాజేష్ చనిపోయినట్లు బంధువులకు సమాచారం ఇవ్వడంతో ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నాతమ్ములు చనిపోవడంతో అటు కుటుంబంలో ఇటు గంజికుంట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## చంద్రబాబు విడుదల కోసం ప్రార్థనలు

**కడప మేజర్ న్యూస్:** కడప నగరంలోని ప్రముఖ ప్రసిద్ధి పేరు పఖ్యాతలు ఉన్న పెద్ద దర్గాలోని మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబునాయుడు మీద పెట్టిన అక్రమ కేసులు అన్నిటిని సంబంధించి రేపు సుప్రీంకోర్టులో జరుగుతున్న న్యాయ తీర్పు గాను న్యాయస్థానం ఇస్తున్న తీర్పు మనకు అనుకూలంగా రావాలని చెప్పి మరియు మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు మరియు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని చెప్పి ఆయన కడిగిన ముత్యం వలె బయటికి తిరిగి వస్తానని చెప్పి ఆశిస్తూ ప్రత్యేకమైన పూజలు చేయడం జరిగినది తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబుఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త సంగం బీడీల అధినేత నసురుద్దీన్, మాజీ కార్పొరేటర్ జాకీర్ హుస్సేన్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప జిల్లా ఉపాధ్యక్షులు నక్కల శివరం , కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీను,38 వ డివిజన్ ఇంచార్జ్ ఆదిల్, ఉక్కయ్యపల్లె రవి శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## ఆరోగ్యకర సమాజం

**(మొదటి పేజీ తరువాయి)** చేశారో వారందరికి నెట్వర్క్ హాస్పిటల్ ద్వారా ట్రీట్మెంట్ చేయించడం జరుగుతోంది. వాలంటీర్ మరియు ఏఎన్ఎంలు ఆరోగ్య సర్వేతో పాటు గ్రామ సచివాలయ పరిధిలోని సిడిఎస్సిడి సర్వే జాబితా వివరాలు ఆధారంగా రోగులను గుర్తించి ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రజలందరూ ఈజగనన్న సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు కోరారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పేదప్రజల కోసం ముఖ్యమంత్రి జగనన్న ఎంతో పాటు పడుతున్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు. ఈ గ్రామం సర్వతోముఖా అభివృద్ధికి దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను అత్యంత పటిష్టవంతంగా నిర్వహిస్తున్నందుకు కలెక్టర్కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్ మమత మాట్లాడుతూ.... ప్రజల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి ప్రజల ముంగిటగా వైద్య సేవలు అందించే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని... ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంగళ్లు కేసులో టిడిపి నాయకులకు ముందస్తు బెయిల్ మంజూరు




**ములకలచెరువు,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన పర్యటనలో భాగంగా తంబళ్లపల్లి నియోజకవర్గం అంగళ్లులో తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారు. ఈ కేసుల్లో కేసు నంబరు 75, 79 లో ఉన్న టిడిపి నాయకులు ములకలచెరువు మండల కన్వీనర్ పాలగిరి సిద్దా, బి.కొత్తకోట మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, కురబలకోట మండల కన్వీనర్ వైజి సురేంద్ర,తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి వైజి రమణ,తంబళ్లపల్లి క్లస్టర్ ఇంఛార్జి బేరి శ్రీనివాసులు, శంకర్ యాదవ్ వ్యక్తిగత సహాయకుడు నాగార్జున, ఐటీడీపి అద్యక్షుడు సాగర్ కుమార్, బురకాయలకోట శ్రీనివాసులు నాయుడు, తదితరులకు గురువారం మదనపల్లి సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కార్యక్రమంలో పెద్దమండ్యం మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ, నియోజకవర్గ రైతు అద్యక్షుడు సుధాకర్ నాయుడు, రాజంపేట కార్యనిర్వాహక కార్యదర్శి మొటుకు శివ, సిద్దా రెడ్డి, చింతకుంట్ల కేశవులు, రాజా రెడ్డి, సోమశేఖర రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, రమణా రెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూర్ భాషా ముస్లిం దూదేకుల సంఘం ఆత్మీయ సమ్మేళనం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని చిలమకూరులో రాయపాటి దస్తగిరి(ముద్దనూరు మండలం కోనాపురం ఉపసర్పంచ్) ఏర్పాటుచేసిన నూర్ భాషా దూదేకుల ఆత్మీయ ఆత్మీయ సమావేశం ఎంబిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షుడు రసూల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూస్వాతంత్రం వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో తమ ఓటర్లు 20 లక్షల ఉన్న తమకు ఎటువంటి రాజకీయ స్థానం కల్పించలేదు.తమ హక్కులు తమకు చట్టసభల్లో రావాల్సిన పదవులు తమ దూదేకుల కులానికి రావలసిన నిధులు సంక్షేమ ఫలాలు అందే వరకు పోరాడుతాం అన్నారు.ఇటీవల కాలంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్లామని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ స్థానాల్లో దూదేకుల కులానికి అవకాశం కల్పిస్తామన్నారు. తమ దూదేకుల కులంలో ఏ చిన్న సమస్య వచ్చినా తాను ముందుండి పోరాడి న్యాయం చేస్తానని, ఏదైనా సమస్యలు రాష్ట్రంలో ఎక్కడున్నా తన దృష్టికి తీసుకురావాలని రసూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులుగా రాయపాటి చిన్న మాబు, ఉపాధ్యక్షులుగా ఆలమూరు మస్తాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామకుంట్ల బాబు, యర్రగుంట్ల మండల అధ్యక్షులుగా సంజప్ప నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా, ప్రొద్దుటూరు బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గొడుగు గుర్రప్ప, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్రపాడు భాషా తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీటి కాలువలతో తప్పన తిప్పలు

**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి మండల కేంద్రంలో దశాబ్దాలుగా మురికి నీటి కాలువల సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్య ను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో సర్పంచ్ నీలూ మైనుద్దీన్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించారు. యుద్ధ ప్రాతిపదికన తంబళ్లపల్లి



పూరవీధులలోని ప్రతి వీధికి మురికి నీటి కాలువలు నిర్మించి పారిశుధ్యం మెరుగుతో పాటు తాగునీటి సౌకర్యానికి మొదటి ప్రాధాన్యత నివ్వాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ డిఇ శ్రీహరి, ఏఈ అశోక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేషాద్రిల ఆధ్వర్యంలో పనుల నిర్వాహకుడు కొండప్పల సారథ్యంలో శరవేగంగా మురికినీటి కాలువల నిర్మాణాలు చేపట్టారు. మసీదు వీధి, సర్పంచ్ వీధి, విశ్వనాథరెడ్డి వీధి, సిద్ధారెడ్డి గారి పల్లి క్రాస్ రోడ్డు, పెద్దమండెం రోడ్డుల నుండి పనులు వేగం పుంజుకున్నాయి. కాలువల నిర్మాణాల పై ఎమ్మెల్యే,సర్పంచ్ నీలూ మొయినుద్దీన్, అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి లక్ష్యం



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం సానిపాయ గ్రామం నందు ఆ గ్రామ సర్పంచ్ నేతి అంజి నేయులు ఎంపీటీసీ పెద్దరెడ్డెమ్మ ల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి మరియు జడ్పీ చైర్మన్ ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి లు గురువారం పరిశీలించారు. గ్రామపంచాయతీలో నిర్మించిన సచివాలయం మరియు విలేజ్ క్లినిక్లను కారు ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నరు. పేదవాడు ధనవంతుడితో సమానంగా వైద్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ రూపొందించిన ఘనత దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుంది అన్నారు. ప్రతి కుటుంబంలో కూడా ఆనందం నింపడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. రాజంపేట నియోజకవర్గాన్ని ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి నా శాయశక్తుల కృషి చేస్తాననీ ఎమ్మెల్యే మేడా తెలిపారు, ఈ కార్య క్రమానికి విచ్చేసిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ మల్లేశ్వరి ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి హౌసింగ్ ఏ ఈ వేంకటేశ్వర్లు ఏపీఎం ఖాదర్ బాషా ల్యాబ్ టెక్నీషియన్ కల్పన నాయకులు వీరనాగిరెడ్డి మాజీ ఎంపీటీసీ సీతారామరాజు వైద్య అధికారులు వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు పాలన కోసమే సచివాలయ వ్యవస్థ

## -ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



**కమలాపురం మేజర్ న్యూస్:** ప్రజల చెంత పాలన కోసం, గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసమే జగనన్న సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశాడని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం కమలాపురం మండలంలోని పెద్ద చెప్పలి గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రజలు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశాడని, 50 ఇళ్లకు ఒక వాలంటరీని ఏర్పాటుచేసి ప్రజల సమస్యలను గ్రామంలోనే పరిష్కరించే దిశగా సచివాలయం వ్యవస్థను తెచ్చాడని అన్నారు, ప్రజలు ఏ అవసరం వచ్చినా సచివాలయంలో సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు, గతంలో మండల కేంద్రానికి వెళ్లి ఎన్నోవేయ ప్రయాసలకు వచ్చి పనులు చేర్చుకునేవారని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు, గ్రామంలోని అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఉత్తమారెడ్డి, కమలాపురం నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల్లు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర ఉద్యానవన సలహా దారుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి, డిసిసి బ్యాంకు ఉప చైర్మన్, రాజుపాలెం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి,, సజడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి,, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి ఉప చైర్మన్లు సాదిక్, ఎం. శ్రీనివాసులు రెడ్డి, పుల్లారెడ్డి, ఆర్ వి ఎన్ ఆర్ రాజోలు నిఖిల్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సుబ్బన్న, అయవారయ్య, చంద్రపాల్, ఎంపీడీవో జ్యోతి, ఈవోపీఆర్డి శారద. సచివాలయ సిబ్బంది నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో పేదలకు ఆర్థిక భరోసా

## - గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల

**కలికిరి మేజర్ న్యూస్:** నవరత్నాలతో పేదలకు ఆర్థిక భరోసా కలిగిందని గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం కలికిరి మండల కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, ఎస్టీ కాలనీ, వెంకటేశ్వరపురం నందు గడపగడప కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన దగ్గరకు వచ్చిన సమస్యలను, అర్జీలను సంబంధిత అధికారులకు తెలియజేసి అక్కడక్కడ పరిష్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు నవరత్నాలతో ఆర్థిక భరోసా కలిగిందని ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం చేకూరి ప్రతి ఒక్కరు ఆర్థిక భరోసా పొంది కుటుంబం ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, నల్లారి తిమ్మారెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ నల్లారి శ్రీకర్ రెడ్డి, ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, వెంకట్ రెడ్డి, వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ, సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రెడ్డప్ప, జేఏసీ వ్యవస్థాపకుడు హనీఫ్, ఎంపీటీసీ బొగేష్ , కొవ్వూరు ఖాదర్ వలీ, నూర్ మొహమ్మద్, ఎంపీడీవో గంగయ్య యాదవ్, తాసిల్దార్ భాగ్యలత, విద్యుత్ శాఖ ఏ ఈ ముజిబీర్ రెహమాన్, ఖాదర్ బాషా, అజయ్, ఈవో ఉదయ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. అరుగురికి గాయాలు

**పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలంలోని కుమ్మరవాండ్లపల్లి సమీపంలో గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురు ఢీకొని అరుగురికి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై పోలీసుల కథనం. పీటీఎం మద్దయ్యగారిపల్లికి చెందిన వి. చిరంజీవి(45) తన కొడుకులు శివసాయి(13),వినోద్ (15) లకు జ్వరం వస్తోందని బి. కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రికి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. స్కూటర్ మార్గ మధ్యంలోని కుమ్మరవాండ్లపల్లి వద్దకు రాగానే, అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంలో వేగంగా వస్తూ చిరంజీవి వాహనాన్ని ఢీకొన్నారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన తండ్రి బిడ్డలతో పాటు ఎదురుగా ద్విచక్ర వాహనంలోని ముగ్గురు మొత్తం అరుగురు గాయపడ్డారు.వారిలో చిరంజీవి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.చిరంజీవి పరిస్థితి విషమంగా ఉంది. ఏఎస్ఐ వెంకటస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు..

# పిఆర్ సి బకాయిలు పెర్మనెంట్ కొరకు ఎంపీకి వినతి



**పులివెందుల మేజర్ న్యూస్:** మెప్మా ఆధ్వర్యంలో గంగులయ్య వారి టీమ్ నాయుడు, నాగన్న తదితరులతో కలసి పులివెందులలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా గురువారం కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ని కలసి పి ఆర్ సి బకాయిలు, పర్మినెంట్ కొరకు వినతి పత్రం అందించడం జరిగింది అనంతరం వారితో మాట్లాడుతూ మెప్మా విజయోత్సవ సభ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను గూర్చి చర్చించడం జరిగినది, పై విషయాలపై ఎంపీ అవినాష్ రెడ్డి త్వరలోనే ఆ యొక్క తేదీని ఖరారు చేస్తామని హామీ ఇచ్చి రాష్ట్రం లోని మెప్మా సిబ్బంది అందరికీ వైఎస్ కుటుంబం అండగా ఉంటుందని తెలియచేశారులి ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పొర్లుతున్న మురుగునీరు



**కలసపాడు మేజర్ న్యూస్** : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ మండలంలోని దళిత గ్రామాలలో వీధి రోడ్లు సిమెంట్ రోడ్లలో నీటి నిలువలు ఊరికి నీరు నిలువలు ఉండడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలసపాడు మండలం తెల్లపాడు గ్రామ పంచాయతీలోని దూలం వారి పల్లె గ్రామ దళితవాడలో2011- 2012 సంవత్సరం లో వేసిన సిమెంటు రోడ్లు గ్రామ నడిబొడ్డులో మురికి నీరు నిల్వ ఉండడంతో గృహాల్లో నివాసముండే ప్రజలు దూర్వాసనతో పిల్లలు వృద్దులు నడవలేని పరిస్థితిలో పలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పాలకులు మారినా ప్రభుత్వ అధికారులు మారినా ఎంపీటీసీలు, సర్పంచ్ లు ఎంపీపీ లు, ఎమ్మెల్యే లు ఏందరున్న, మా బ్రతుకులు ఇంతేనా అంటూ గ్రామ దళితులు వాపోతున్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం, మండల అధికారులు స్పందించి వెంటనే గ్రామ విధులలో దుర్గంధం సీ మురికి వాసన లతో ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుకుంటున్నాను.

# భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** చంద్రబాబు నాయుడు తలపెట్టిన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు గురువారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో బాబుతో నేను, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి . మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరంలలో నాలుగు సార్లు కరెంట్ బిల్లులు, 8 సార్లు బస్సు చార్జీలు పెంచి పేద మధ్యతరగతి వాళ్ళని ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మభ్యపెడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ పేదలను సంపన్నులు చేయడమే తెలుగుదేశం పార్టీ ఉద్దేశం అన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, బాల పుల్లారెడ్డి,గౌస్ మోదిన్,మున్నా,అన్వర్ భాష,నజీర్,నాగూర్ భాష, షేక్షావలి, నజీర్ భాష, ఎం ఎం భాష, వెంకటరెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,హనీఫ్,ఖాదర్,విజయ్ మోహన్ రెడ్డి,నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



# కళలను ప్రోత్సహించడం మనందరి బాధ్యత



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** మా ఊరి సిన్మా 'ను నిర్మించి, నటించిన పులివెందుల ప్రాంత వాసులు అభినందనీయులు అని పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప పేర్కొన్నారు.వీరిని వెండితెరపై చూడడం అద్భుతమైన అనుభూతి అని ఆయన అన్నారు.స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం సుజాత థియేటర్ లో సిన్మా నిర్మాత (బుల్ రెడ్డి)మంజు నాథ్ రెడ్డి, హీరో పులివెందుల మహేష్,నటులు చంద్రమోహన్ రెడ్డి,పఠాన్, రాఘవేంద్ర రెడ్డి మిగతా నటులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, ఉచిత విద్య ఉపాధ్యాయులు క్రిష్ణారెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మన ఊళ్ళను,మన వాళ్లను సినిమా తెరపైన చూస్తుంటే చాలా గర్వంగాను గౌరవంగాను ఉందన్నారు. వర్ధమాన కళాకారులను ప్రోత్సహిస్తున్న నిర్మాత,నటుడు మంజునాథరెడ్డి సేవలను ఆయన కొనియాడారు. రాజు మాట్లాడుతూ సినిమా అంటే ఏ కోస్తా వాళ్ళో అని కాకుండా మనమూ ఉన్నాం అని నిరూపించిన పులివెందుల వాసులు సన్మానానికి సంపూర్ణంగా అర్హులన్నారు. భవిష్యత్తు లో మరెన్నో విజయాలు సాధించి మన ఊరి పేరు ప్రతిష్టలు పెంచాలన్నారు.ఈ కార్యక్రమం లో నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలను సైతం వదలని కబ్జాదారులు.. ఆగని అక్రమ కట్టడాలు

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని అక్కంపల్లి 1 బైరాగుట్ట నడిబొడ్డున పెట్రోల్ బంక్ ఎదురుగా ఫేక్ డాక్యుమెంట్లతో కోట్లు విలువచేసే భైరవ స్వామి భూమి పై ఫేక్ డాక్యుమెంట్లు పుట్టించి మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అహంకారంతో దేవుని భూమి సైతం వదలకుండా అక్రమ కట్టడాలు కడుతూ విలేకరులపై దౌర్జన్యానికి దిగి, అధికారులను మభ్యపెడుతూ అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారు. వేలాదిమంది పేదలు నివసిస్తున్న మండల పరిధిలో దేవాలయ భూముల్లో ఒక సెంటు భూము కూడా పట్టా పొందని నిరుపేదలకు ఇవ్వకుండా కోట్ల రూపాయలకు పడగలెత్తి పదుల సంఖ్యలో ఎకరాల పట్ట భూమిని ఉన్నవారు. , 30 నుంచి 40 లక్షల రూపాయలు విలువ చేసే భవనాలు ఉన్న వారికే డీకేటి పట్టాలు పుడుతుండడం గమనార్హం. దొంగ డీకేటి పట్టాలు పుట్టిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, దేవుడు మాన్య భూమిని ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టుతున్న వారిని అడ్డుకోవాలని, అక్రమ కట్టడాలు భూకబ్జాలపై జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ జోక్యం చేసుకొని దేవుని మాన్య భూమిని కాపాడాలని సుండుపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.



**తహసిల్దార్ వివరణ :** సుండుపల్లి మండల ఇంచార్జ్ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డికి తెలియజేయగా వెంటనే వీఆర్వోని పంపించి ఇల్లు నిర్మాణాన్ని ఆపివేశారు. అనంతరం వారు వివరణ ఇస్తూ అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్ష పడేటట్టు చేస్తామని వివరణ ఇచ్చారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి

**చెన్నూరు మేజర్ న్యూస్:** పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సదుపాయం కల్పించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమని కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన స్థానిక భారతి హై స్కూల్ నందు సర్పంచి సిద్దిగారి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడవలేనివారు,వృద్ధులు, వయసు పెరిగిన వారికి దీర్ఘకాలీక వ్యాధులతో బాధపడుతున్న వారికి మంచి వైద్య సదుపాయం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వం అన్న నినాదంతో ప్రజల వద్దకే వెళ్లి అక్కడే వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఆరోగ్య సిబ్బంది,గృహ సారధులు, వాలంటీర్లు,అందరూ సమన్వయంతో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్కడ ఎవరెవరికి ఏ ఏ సమస్యలు ఉన్నాయో గుర్తించి వారికి అక్కడే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి అన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్లను ఓకే చోటికి తీసుకురావడం జరిగిందని దీని ద్వారా ప్రతి ఒక్కరికి సులభంగా వైద్య సదుపాయం అందేలా చూడడం జరిగిందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో నేడు ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం స్పందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అలాగే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాళ్లను ఆయన పరిశీలించారు.అనంతరం అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 63 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది.మరో 6 మందికి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆస్పత్రులకు పంపించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో దాదాపు 550 మందికి డాక్టర్ బి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దిలీప్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,వైయస్సార్సీపి మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,వైయస్సార్సీపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,సర్పంచులు, ముమ్మడి సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు టి.ఎన్ చంద్రారెడ్డి,పేరు సాముల నిత్య పూజ,వైద్య సిబ్బంది,అంగన్వాడీ వర్కర్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రత్యేక రుచులతో తండూరి చాయ్

రుచికరమైన అల్పాహారం ధమ్ స్పెషల్ బిర్యానీ హెూటల్‌నుప్రారంభించిన పుత్త నరసింహారెడ్డి..



**వల్లూరు మేజర్ న్యూస్ :** విభిన్న రుచులు సరికొత్త వెరైటీలతో తండూరి చాయ్ రుచికరమైన అల్పాహారము, దమ్ స్పెషల్ బిర్యాని హెూటల్ ను గురువారం రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పుత్త నరసింహారెడ్డి ఆయన తనయులు కమలాపురం టిడిపి యువ నాయకులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, పుత్త లక్ష్మిరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు, తండూరి చాయ్ హెూటల్ యజమాని వల్లూరు మండలం దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు వీరికి ఘన స్వాగతం పలికారు, కడప-తిరుపతి జాతీయ రహదారిలోని బాలికల పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఈ తండూరి చాయ్ హెూటల్ ను ఏర్పాటు చేశారు, వివిధ రకాల చాయ్ తో పాటు ప్రీమియం మిల్క్ షేక్ లు పసందైన అల్పాహారాలు కస్టమర్లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి, సరికొత్త రుచులు ఈ ప్రాంతం వారికి పరిచయం చేసేందుకు తండూరి చాయ్ ప్రారంభించినట్లు మదన్ మోహన్ రెడ్డి తెలిపారు, ఇక్కడ ఏర్పాటుచేసిన తండూరి చాయ్ ఆహ్లాదకరమైన వాతావరణంలో వాహనదారులు, ప్రజల మనసు దోచే విధంగా అందిస్తామన్నారు , ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిధులకు విభిన్న రుచులు కలిగిన ఛాయ్ ని అందించారు, ఈప్రారంభోత్సవాన్నిఅత్యంత ఘనంగా నిర్వహించారు, ప్రారంభోత్సవ ఉత్సవంలో పాలుపంచుకున్న అతిధులకు ఘన సన్మానం నిర్వహించారు, అనంతరం పుత్త మాట్లాడుతూ కడప ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన స్థలంలో





తండురిచాయ్‌అనేహెూటల్ ను ఏర్పాటు చేయడం అభినందనయం అని అన్నారు, కొత్త రుచులు పరిచయంతో పాటు మంచి రుచులు చూపించి ప్రజల ఆదరాభి మానాలు పొందాలని అన్నారు, కడప ప్రజలకే కాకుండా జాతీయ రహదారిలో ఉన్నందువలన తిరుపతి చెన్నై వెళ్లే ప్రజలకు ఈ హెూటల్ అందుబాటులో ఉంటుందన్నారు, కస్టమర్లకు రుచికరంగా అందించి ఆదరాభి మానాలు పొంది అభివృద్ధి చెందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తండూరి చాయ్ హెూటల్ యజమాని మదన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు, వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు ఎర్రమాసి రామసుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే

క్రీడలలో రాణించిన విజేతలను అభినందించిన డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి



**కడప మేజర్ న్యూస్ :** అక్టోబర్ 16 , 17 వ తేదీలలో గుంటూరు జిల్లా పేరిచర్ల ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి 4వ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ కబడ్డీ పోటీలలో ఉమ్మడి కడప జిల్లా బాల,బాలికలు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో కడప జిల్లా బాలికల జట్టు (అట్లూరు కస్తూరిబా గాంధీ విద్యాలయం) సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు,రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. జట్టులోని విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను , వైయస్సార్ జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక అభిన ందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారిడాక్టర్‌అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లా సానికి , విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఎంతగానో దోహద పడతాయని చదువు తో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అని క్రీడలు ద్వారా సున్నితమయిన మనస్తత్వాన్ని విడనాడి దృఢమైన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిం చడానికి ఎంతగానో ఉపయోగపడతా యన్నారు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి మన జిల్లా కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు చల్లా విశ్వనాథ రెడ్డి,జిల్లాగర్ల్‌చైల్డ్‌డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి , కొండా దశరథరామిరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వై సుబ్బయ్య, ప్రిన్సిపల్ ఫణి శ్రీ పిఈటి ప్రమీల, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

– డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మీపతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం కొత్తవారిపల్లి-2 విలేజ్ హెల్త్ క్లినికులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మీపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎల్ డివో లక్ష్మీపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య సంరక్షనే లక్ష్యంగా మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు హక్కుగా ప్రభుత్వం అందిస్తోందని స్పష్టం చేశారు. కావున ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపిడిఓ భాను ప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లి మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను విజయ వంతంగా నిర్వహించడంతోపాటుప్రజా ప్రతినిధులు,అధికారుల సమన్వ యంతో ప్రజలు సద్వినియోగంచేసుకునేలాఅవగాహనకల్పిస్తున్నట్లుచెప్పారు. సర్పంచ్ బుడ్డన్న, ఎంపీటీసీప్రియాంకసుధాకర్,పంచాయతీకార్యదర్శిగిరిధరనాయక్, డాక్టర్లు, ఏఎన్ఎంయూలు,ఆశావర్కర్లు, హెచ్. పిసచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**పుల్లంపేట మేజర్ న్యూస్ :** గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగాగురువారం ఉదయం పుల్లంపేట మండలం పివిజి పల్లి గ్రామ సచివాలయపరిధిలోనిఅనంతయ్యగారిపల్లిగ్రామం నందు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల నుంచి వస్తున్న విన్నతులను, సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కార దిశగా చర్చిస్తూ, పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలిస్తున్నపార్లమెంటుసభ్యులుపివిమిథున్‌రెడ్డి,ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, మండల కన్వీనర్ ముస్టాక్, మల్లికార్జున రెడ్డి,వైస్ ఎంపిపి ధ్వజ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమన వర్మ, యువ నాయకులు రామ సుబ్బా రెడ్డి,ఎల్ వి మోహన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,వెంకటరెడ్డి, బికేమని, పార్థసారథి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, సచివాలయ అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్షతో ఉచిత వైద్యం



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామంలోని హైస్కూల్ ఆవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8:30 నుండి సాయంత్రం5:00 వరకు నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇప్పట్ల గ్రామంలో డాక్టర్లు, ఆశా వర్కర్లు కలిసి 15 రోజులు ముందు ఆ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, రక్త పరీక్షలు, నిర్వహించామన్నారు. వారి దగ్గర ట్రీట్మెంట్ కానివి వారికి టోకన్స్ ఇచ్చామన్నారు. గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో టోకన్స్ ఇచ్చిన వారికి స్పెషల్ డాక్టర్ల వారిచే పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ డాక్టర్లచే కానివి వేరే హాస్పటల్ కు రెఫర్ చేసి వారిని చికిత్స కోసం హాస్పిటల్కు పంపించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, ఎంపీపీ అలవలపాడు రమాదేవి, జడ్పిటిసి వై పుష్పావతి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, లింగాల మండల అధికారులు, అంబకపల్లి బాబుల్ రెడ్డి,మండల నాయకులు, డాక్టర్ పి సుభాషిని, స్పెషల్ ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది, సర్పంచ్, ఎంపీటీసీ, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు,డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు,పోలీస్‌సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, ఆర్ బి కే సిబ్బంది, వాలంటరీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వనవిహారి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వెలసినటువంటి ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శర న్నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా అయి దవ రోజు సాయంకాల సమ యాన వన విహారి దేవి అలం కారంలో వాసవి దేవి భక్తులకు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. వాటిలో భాగంగా ఉదయాస్తవాన అమ్మవారికి పంచామృత అభి, షేకం సహస్రనామార్చన ధూప దీప నైవేద్యాల తో అనంతరం వైభవంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు దేవి నామస్మరణలతో ఆలయ లో తమ భక్తులను చెల్లించుకోవడం జరిగింది. అదేవిధంగా సాయంకాల సమయాన వాసవి అమ్మవారు వన విహారి దేవి అలంకారంలో శోభాయ మానంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన నాని ఇచ్చారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించగా అనంతరం అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దార్ రఫిక్ అహ్మద్, అన్నారు. గురువారం బి. కొత్తకోట మండలం కోటావూరు గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవైద్యసిబ్బంది, వాలంటీర్లు, ఇంటింటికి వెళ్లి అనారోగ్యంగా ఉన్న వారిని గుర్తించారని, వైద్య సమస్యలు ఉన్నవారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, జడ్పీటీసీ రామచంద్ర, వైద్యులు,ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## గాయపడిన హుస్సేన్‌కు ఆర్థిక సహాయం

డిసిసి మైనారిటీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్



**రాయచోటి, మేజర్ న్యూస్:** పట్టణంలోని కొత్తపల్లె నిరుపేద కుటుంబానికి చెందిన కూలీ హుస్సేన్ బాష రోడ్డు ప్రమాదంలో తన భార్యను పోగొట్టుకొని ఒక కాలు, ఒక చేయి పూర్తిగా విరిగి మంచానపడి ఉన్న అతనికి నలుగురు చిన్న చిన్న ఆడ బిడ్డలు, ఒక మనసంతానం. బిడ్డలను పోషించుకోలేని దుస్థితిలో ఉన్న ఆయనకు అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ స్పందించి గురువారం రూ.10000/-లు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో షబానా మరణించి 20 రోజులు కావస్తున్న ఇంతవరకు ఐదు లక్షలు బీమా అందలేదని, అలాగే గాయపడిన హుస్సేన్ భాష కుటుంబానికి భీమ మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అడిటర్ మాన్సూర్అలీ ఖాన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యహియా భాష, దర్బార్ బాష, శర్వాణి ఫారూఖ్ పాల్గొన్నారు.

## బాబుతో నే భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ మాధవి రెడ్డి



**కడప సిటీ మేజర్ న్యూస్ :** కడప నగరంలోని డివిజన్ 2లో గురువారం ఆమె సుడిగాలి పర్యటన వైఎస్ఆర్ కాలనీ ప్రజలకి చంద్రబాబు గారి అక్రమ అరెస్ట్ పైన మరియు భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు కడప టిడిపి ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రచారంలో ప్రజలతో మమేకమై ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కడప జిల్లా అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఆమె తెలిపారు. కడప నగరంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ గాలికి కలిసిపోయాయని స్థానిక ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ లకే పరిమితం అయ్యారని ఆమె ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆమె కార్యకర్తలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు డివిజన్ ఇంచార్జ్ జల తోటి జయకుమార్ తో పాటు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీ

– పలు రికార్డులు పరిశీలించిన కళాశాలల ఆర్జేడీ డాక్టర్ నాగలింగారెడ్డి




**వేంపల్లె మేజర్ న్యూస్:** పట్టణంలోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కళాశాలల ఆర్జెడీ డాక్టర్ నాగలింగారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గురువారం ఆ కళాశాలలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టిక, కళాశాల సిబ్బంది వివరాలతో పాటు అధ్యాపకులకు సంబంధించి టిఎల్పీ,అలాగేకళాశాల నూతన భవన నిర్మాణాలు, కళాశాలలో ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ సబ్జక్ట్ తదితర అంశాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు తో కలిసి చర్చించారు. అనంతరం అధ్యాపకులకు, సిబ్బంది పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మహేష్ రావు, గంగాధర్, సుబ్బారెడ్డి, రమేష్, పిడి తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల మనసు తెలిసిన నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

పేదల ఆరోగ్య ప్రదాత జగన్ – జెసిఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్




**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** ప్రజల ఆరోగ్య సంపూర్ణ పరిరక్షణ జగన్ ప్రభుత్వ ధ్యేయం అని మండల జేసీఎస్ కన్వీనర్ రహమాన్ ఖాన్ అన్నారు. మండల పరిధిలోని సుండుపల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో డాక్టర్లు స్వచ్ఛందంగా పాల్గొని విజయ వంతం చేశారని,గత నెల 30 జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం నుండి మండల ప్రభుత్వ వైద్య సిబ్బంది మండల వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్ర మాలు విజయవంతం చేశారని రహమాన్ ఖాన్ అన్నారు.అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష విధివిధానాల గురించి కులాకుశంగా వివరిం చారు. ప్రస్తుతం జిల్లాలో ఆరోగ్య సిబ్బంది సచివాలయ వాలంటీర్లు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమాచారం వివరాలు అడిగి తెలుసుకుం టున్నారని ఇంటింటి సర్వే అనంతరం ప్రణాళిక బద్ధంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి . అలాగే హెల్త్ క్యాంపుల్లో అన్ని రకాల వ్యాధులకు పరీక్షల నిర్వహిస్తు సుమారు 105 రకాల మందులు కూడా బాధిత రోగులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి వైద్య పరీక్షల తర్వాత అవసరమైతే ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆసు పత్రులకు (నెట్వర్క్) మెరుగైన వైద్య సేవలు కూడా అందించడం జరుగుతుందని ఇప్పటి వరకు మండలంలో వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న రోగులను గుర్తించడం జరిగింద˘న్నారు. అలాగే నిపుణులైన డాక్టర్ల చేత ఉచితంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు ,ఈసీజీ తో పాటు ఇతర పరీక్షలను చేసి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చేందుకు ఒక మంచి అవకాశంగా భావించి సామాజిక బాధ్యతతో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పి హెచ్ ఎస్ సి డాక్టర్ల బృందం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్పంచు కున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ఆయా సచివాలయ పరిధిలో షెడ్యూల్ ప్రకారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో మండల వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ సహకారాలతో వైద్య సేవలు అందిం చామని అలాగే ప్రజలకు వైద్యాన్ని చేరువగా చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల ప్రభుత్వ వైద్యులు స్పందిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జయప్రదం చేయుటకు తమ వంతు సంపూర్ణ సహకారాలు అందించారని తెలిపారు. అనంతరం మండల వైసీపీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో 108,104 మరియు ఇప్పుడు ఏర్పాటుచేసినజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమలు ప్రజలకు వైద్యంఅందేలా ప్రభుత్వం కృషి చేస్తుందిని ఇలాంటి విప్లవాత్మకమైన మార్పులు రావడం ఎంతో సంతోషంగా ఉందని కావున జగన్మో హన్ రెడ్డి ఇంకా 10 సంవత్సరాలు ఆపైన ముఖ్య మంత్రిగా ఉంటే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి ఇస్మాయిల్, ఎమ్మార్వో మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ నసీమా భానుసుండుపల్లి పిహెచ్ వైద్య సిబ్బంది, ఎంపీడీవో రామచంద్ర, ఈవోపీఆర్టి సురేష్ బాబు, ఆశా వర్కర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారుదులు, సచివాలయ కన్వీనర్లు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

239 మందికి వైద్య పరీక్షలు -మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు రక్షలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాధవరం-2 సచివాలయ ఆవరణలో గురువారం సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష జరిగింది. ఈ సందర్భంగా 239 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యులు కంటికి సంబందించి, ఎముకలకు సంబందించి, బీపీ, షుగర్, వంటి రోగాలను పరీక్షించి వైద్యసేవలు అందించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ స్టాల్ పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపిడిఓ జవహర్ బాబు, తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంఈఓ శంకరయ్య, ఏపిఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనరసయ్య, సుజాత, వీఆర్వో రజిని, ఐసీడియస్ సూపర్వైజర్ శ్రీవిద్య, మహిళా సంరక్షణ కార్యదర్శి సుభద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లలితా త్రిపుర సుందరి దేవిగా రెడ్డెమ్మ తల్లి



**గుర్రంకొండ మేజర్ న్యూస్ :** గుర్రంకొండ మండలం ,చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న రెడ్డమ్మ దేవత దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయంఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో అమ్మవారి ఉత్సవ మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తదుపరి సామూహిక కుంకుమార్చన నిర్వహించడమైనది. చక్రానికి అధిష్టాన దేవత అయిన అభయ హస్త ముద్రలో ఉన్న ఈ తల్లిని ఆరాధిస్తే,సకలదారిద్ర్యాలు,దుఃఖాలుతొలగి ఐశ్వర్యం, అభీష్ట శద్ధి,స్త్రీలకుసౌభాగ్యం చేకూరుతాయని అర్చకులు లలితా త్రిపుర సుందరి దేవి యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేయడమైనది. తోట్లిరామిరెడ్డికుటుంబసభ్యులు(అర్చకులు)గురువారం ఉభ య దారులుగా వ్యవహరించారు.రేపు ఆరవ రోజు అమ్మవారు సం˘స్వతీదేవిగాదర్శనమిస్తారనిఆలయఈఓమంజుల తెలియజేశారు.

## బలిజ కాపులందరూ..వైకాపా వైపు ఉన్నారనడంలో వాస్తవం లేదు

– టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర



**వేంపల్లె మేజర్‌న్యూస్:** బలిజ కాపులందరూ వైకాపా వైపు ఉన్నారనడంలో వాస్తవం లేదని టిడిపి వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గంగమ్మ తల్లి దేవర గురించి మాట్లాడారు. ఆంజనేయ స్వామి ఆలయం నుంచి అమ్మవారిని ఊరేగింపుగా వస్తారు.. ఈ విషయంపై రవీంద్రనాథ్ రెడ్డి అక్కడ ఉన్న అడ్డుకట్టను చూసి, అడ్డుకట్ట ఉండడం తప్పు దీనిని వెంటనే తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. దీనిపై బలిజ సోదరులందరూ స్పందించారని తెలిపారు. అలాగే వైఎస్ కుటుంబంతోనే బలిజలకు మేలు జరిగిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వేంపల్లె పట్టణంలో దాదాపు 30 శాతం మేర బలిజ కుటుంబీకులు ఉన్నారు. వీరిలో దాదాపు నిరుపేద కుటుంబాలే ఉన్నారన్నారు. ఇక్కడ అన్ని వర్గాల వారికి ఆయా కమ్యూనిటీ కళ్యాణ మండ˘పాలు ఉండగా, బలిజ కమ్యూనిటీకి సంబంధించి కళ్యాణ మండపం లేకపోవడం దురదృష్టకరమన్నారు. పేద బలిజ కుటుంబీకులు గవి మల్లేశ్వరస్వామి ఆలయం లేక గండి క్షేత్రంలో గానీ వివాహాలు చేసుకోవాల్సి వస్తోందన్నారు. నిజంగా వైఎస్ కుటుంబానికి బలిజల్లోపై ప్రేమఉంటేవేంపల్లెలో బలిజ కమ్యూనిటీ కళ్యాణ మండపం ఏర్పాటు చేసేలా డిమాండ్ చేయాలని ఆయన కోరారు. అలాగే టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిపై బురద చల్లే రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు.

# పొదుపు నిధులు సద్వినియోగం చేయండి : డిపిఎమ్ ప్రసాద్ రెడ్డి



**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని 29921 మహిళా సంఘాలకు చెందిన రూ 274 కోట్ల పొదుపు సొమ్మును మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం ఆయన తంబళ్లపల్లి ఐకెపి కార్యాలయంలో ఏపిఎం లు గంగాధర్, కిరణ్ కుమార్ లతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మహిళా సంఘాల వద్దగల పొదుపు సొమ్ము ఖర్చు చేసుకునేలా బ్యాంకర్లతో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. భవిష్యత్తులో పొదుపు సొమ్ముతో కలిపి బ్యాంకు లింకేజీ రుణాలు చెల్లించేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే రూ 38.93 కోట్లు పొదుపు సొమ్ము మహిళా సంఘాలకు డ్రా చేయించి వారి ఆర్థిక అవసరాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మహిళా నాయకత్వ పరిరక్షణ పథకం కింద 257 మంది లబ్ధిదారులకు లక్ష నుండి పది లక్షల వరకు రుణాలు పంపిణీ చేశామని వీరికి మూడు శాతం వడ్డీ రాయితీ ఉంటుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని 3438 సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ 351.45 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. దీంతోపాటు శ్రీనిధితో పాటు ముద్ర రుణాలు, వ్యక్తిగత రుణాలు పంపిణీకి బ్యాంకర్లతో సంప్రదించి అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు అయ్యేలా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులోమహిళా సంఘాలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలనిరుణాలు తిరిగి చెల్లించి ఐకెపి పటిష్టతకు సహకరించాలని సూచించారు. వారి వెంట సీసీలు భవాని శంకర్, ఆదిలక్ష్మి, బద్రి, అంశిరా బేగం సంఘమిత్రలు, వివో సభ్యులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోదాము తనిఖీ

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని లక్కిరెడ్డిపల్లి పౌరసరఫరాల గోదామును గురువారం అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శివరామమూర్తి, జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం, మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కడప వారు గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌక దుకాణాలకు పంపిణీ చేయు నిత్యవసర వస్తువులను పరిశీలించారు. నాణ్యమైన సరుకులను చౌక దుకాణాలకు పంపిణీ చేయవలసిందిగా గోదాము ఇన్చార్జిని ఆదేశించారు. అనంతరం గోదాము దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోదాము ఇంచార్జ్ మల్లికార్జున బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి హుండీ లెక్కింపు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి ఉండి ఆదాయం గురువారం దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేశారు. ఈ సందర్భంగా నాలుగు నెలలు గాను 4,2,909 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రవీంద్ర రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సామాల నరసింహారెడ్డి, కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, సుబ్బయ్య, ఈశ్వరమ్మ, వెంకటేష్, ఆలయ సిబ్బంది మార్కండేయ మధుసూదన్ రెడ్డి ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ చంద్రమౌళి ఆలయ అర్చకులు పాల్గొన్నారు

## కాపు సంక్షేమ సేన కమిటీ నియామకాలు...



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి. కొత్తకోట మండలం గట్టు గ్రామంలో కాపు సంక్షేమ సేన కమిటీ ఆధ్వర్యంలో నూతన నియామకాలు చేపట్టారు. గురు వారం గట్టు గ్రామంలోకాపు సంక్షేమ సేన తంబళ్లపల్లి అధ్యక్షులు అధికారి దేవేంద్ర, అన్నమయ్య జిల్లా టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు హరిరామజోగయ్య స్థాపించిన కేఎస్ఎస్ తంబళ్లపల్లి నియోజకవర్గపు నూతన కమిటీ నియామకాలను మాజీ కడప జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ సుగవాసి సుబ్రహ్మణ్యం చేతులమీదుగా స్థానిక గట్టు రాజన్న నివాసంలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బలిజలు ఐక్యత, రాజ్యాధికారం వైపు పయనించాలని కోరారు. వర్కింగ్ ప్రెసిడెంట్ బుడ్డా శరత్ బాబు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు వంశస్థులం మనకు పాలన తెలుసుననీ,రాష్టానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పాలనఅవసరంఅని అది త్వరలోనే ప్రజలందరూ చూస్తారని అన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి రాణి మాట్లాడుతూ రాష్టంలో పాలన కుంటు పడిందని, రాష్టంలో బటన్ నొక్కే సీఎం, సంపద సృష్టించడంలో విఫలం అయ్యారని మండిపడ్డారు. రాబోయే ఎలక్షన్ లో మేము ముఖ్యమంత్రి స్థానం లో పవన్ కళ్యాణ్ ని కూర్చో పెడతామని జనసేన పార్టీ, టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎస్పీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుమధు,నాయకులుధారం అనిత, కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు రెడ్డి రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ బుడ్డా శరత్ బాబు, తంబళ్లపల్లి అధ్యక్షులు అధికారి దేవేంద్ర, జిల్లా కార్యదర్శి పీవీ రమణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు సాయి ప్రభ, కాపు సంక్షేమ సేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నీ వెంటే తామంతా



**అన్నమయ్య రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్య క్షులుగా జగన్మోహన్ రాజును అధిష్టానం నియమించడం తో జిల్లా ఉపాధ్య క్షుడు సాయి భగవాన్ రెడ్డి ఆయనను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో జగన్మోహన్ రాజు చేసిన సేవలకు గుర్తించి అధిష్టానమైన చంద్రబాబు నా, అచ్చం నాయుడులు ఈ పదవిని ఎంతో నమ్మకంతో అప్పగించడం జరిగిందన్నారు. టిడిపిలో సేవలు చేసిన ఏ కార్యకర్తను ఆ పార్టీ ఎన్నటికీ మరచిపోదని వారు ఈ సందర్భంగా కొనియాడారు. అంతేకాకుండా ఈ పదవికి తమకు సహకరించిన టిడిపి పొలిట్ బ్యూరో శ్రీనివాసరెడ్డి మరియు రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు . ఆయనతోపాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి వ్యాఖ్యలు సమంజసం కాదు

– వైకాపా పెద్దల మెప్పు కోసం మంత్రి ఆరాటం – టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను టెర్రరిస్టులంటూ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు న్నామని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లా డుతూ పుంగనూరులో జరిగిన సమా వేశంలో మంత్రి నారాయణస్వామి టిడిపి కార్య కర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, నారా భువ నేశ్వరి వల్లనే చంద్రబాబు ఆరోగ్యం దెబ్బతిందని ఆరోపిం చడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా మన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అయ్యే ముందు టిడిపి నాయకులు, కార్యకర్తలుసంయ మనం పాటించాలని దిశా నిర్దేశం చేశారన్నారు. అందుకు కట్టుబడి టిడిపి శ్రేణులు శాంతి యుతంగా నిరసనలు చేస్తున్నా యని గుర్తు చేశారు. ఇకపోతే తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. అమ్మఒడి ఇంట్లో ఎంతమంది చదువుతుంటే వారందరికీ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు తప్పారన్నారు. అదేవిధంగా 9 గంటలకు ఉచిత విద్యుత్ ఇస్తామని,సకాలంలో విద్యుత్ ఇవ్వక రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. వైకాపా తప్పులను పుచ్చుకోవడానికి మంత్రి నారాయణ స్వామి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వైకాపా పెద్దల మెప్పు పొందడానికి మంత్రి ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఒక గౌరవప్రదమైన ఉపముఖ్య మంత్రి హోదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా టిడిపిపై విమర్శలు మాని,రాష్ట్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి మరియు మంత్రులు దృష్టి సారిస్తే మంచిదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గంగారపు నవీన్ చౌదరి,ఉమేష్ చంద్ర,ఆదినారా యణ,రామచంద్ర నాయుడు, నూర్జహాన్, విద్యాసాగర్ కందూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు వేగవంతం చేయాలి

– నాడు నేడు జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు, అంగన్వాడీ లలో జరుగుతున్న రెండవ విడత నాడు నేడు పనులను శరవేగంగా పూర్తీ చేయాలని జిల్లా నాడు నేడు కోఆర్డినేటర్ మరియు జిల్లా సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి జి.కరుణాకర్ కోరారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పూర్వపు కడపకు చెందిన 15 మండలాల విద్యాశాఖాధికారులు, ఫీల్డ్ ఇంజనీర్లు, అంగన్వాడీ సీడీపీవోలు, సూపర్వైజర్లతో నాడు నేడు పనుల మీద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల వారీగా సమీక్ష నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపు అన్ని అంగన్వాడీ లలో అదనపు తరగతి గదుల పై కప్పు నిర్మాణము, మర మ్మత్తులు పూర్తీ చేయాలన్నారు. పాఠశాలల్లో నాడు నేడు కు సంబంధించి అన్ని పనులు పూర్తీ చేయాలన్నారు. ఏదైనా పాఠశాలల్లో, ఏదైనా పని ఈ నెలాఖరుకు సివిల్ వర్క్స్ ఇన్ ప్రోగ్రెస్ స్టేజి లో వుంటే సంబంధిత ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారుల మీద క్రమశిక్షణా చర్యలు తీసుకోబడుతాయి అని, నిర్దేశిత గడువులోపు పనులు పూర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ అసదుల్లా, రాయచోటి మండల విద్యాశాఖాధికారి బాలాజీ నాయక్, 15 మండలాల మండల విద్యాశాఖాధి కారులు, ఫీల్డ్ ఇంజనీర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, సీడీపీఓ లు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

పొదుపు సంఘాల సమావేశంలో ఆర్పీలు

**పులివెందుల మేనేజర్ న్యూస్ :** చేతులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం వలన వ్యాధులు సోకకుండా ఉండవచ్చునని గురువారం పొదుపు సంఘాలతో నిర్వహించినటువంటి సమావేశంలో ఆర్పీలు, భారతి భాను, వెంకట లక్ష్మమ్మ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం పులివెందుల్లోని ఎస్ఎల్ఎఫ్, ఈసీ, మరియు ఓబి మెంబర్లతో ఆర్పీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ సోపుతో చేతులను కడుక్కున్న తర్వాతనే భోజన పదార్థాలు తయారు చేయడం కానీ భుజించడం గానీ చేయాలని వీటికి సంబంధించి కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల సభ్యులు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వరద ఆధ్వర్యంలో "బాబుతో నేను"



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ అధ్యక్షులునారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకునిరసనగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో పాత అమృత నగర్ లో "బాబుతో నేను" అనే నినాదంతో ఇంటిటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వివరించి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ, వెంకటేష్, సురేంద్ర, సీన,ఖాజా మొహిద్దిన్, గిత్తల రాముడు,డ్రైవర్ దస్తగిరి, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సెక్రెటరీ ఖాదర్ బాద్ నాగముని రెడ్డి, ఆమీన్, గోపవరం దానియేలు, చెన్నమరాజు పల్లె వెంకట సుబ్బయ్య, వెంకట సుబ్బయ్య, పెట్లు శ్రీధర్, సాకం నాగేశ్వర్ రెడ్డి, మార్తల గురివి రెడ్డి,శేగిరెడ్డికాట్ రెడ్డి, ఉప్పలూరు శ్రీనివాసుల రెడ్డి, చిట్టిబోయిన గంగాధర్, తమటం వెంకట సుబ్బారెడ్డి, రామచంద్రా రెడ్డి, గోపిరెడ్డి గురివి రెడ్డి, నరాల విజయ భాస్కర్ రెడ్డి, అందే శ్రీనివాసుల రెడ్డి, వివేకానంద కాలనీ శివ, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## జగన్మోహిని అలంకారంలోవాసవి మాత దేవి

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 5వ రోజు జగన్మోహిని దేవి అలంకారంలో వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో (అమ్మవారి శాలలో ) ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..



## చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలందరూ తిరగబడి.. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం

### మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి : బి.టెక్ రవి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమంగా అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టుపై ప్రజలందరూ తిరగబడి... వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ముందుకు రావాలని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిలి పిలుపునిచ్చారు. 19న కడప పార్లమెంట్,పులివెందుల నియోజకవర్గం,సింహాద్రిపురం మండలం,గురిజాల పంచాయతీ లోని బాబుతో నేను- ప్రజావేదిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టుపై క్షుణ్ణంగా వివరిస్తూ, కరపత్రాలు పంచి ప్రజానీకంతో మాట్లాడుతూ సంఘీభావంగా ముందుకు కదిలి రావాలని గ్రామస్తులను కోరారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్ మాట్లాడుతూ ఎవరి నోట విన్న చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారన్న విషయాన్ని పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నార న్నారు. ప్రజలే ఇది అక్రమ అరెస్టు అని బాహాటంగా చెబుతూ వైసిపి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు . సొంత వైసిపి పార్టీ నాయకులే చంద్రబాబు నాయుడుది అక్రమ అరెస్టు అని చెబుతున్నారు అన్నారు. ఏ గ్రామంలో చూసిన టిడిపికి ఓటు వేస్తాం...చంద్రబాబు నాయుడుని సీఎం చేస్తామంటూ ప్రజలే స్వచ్ఛందంగా చెబుతున్నారంటే... వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకత ప్రారంభమైందని స్పష్టంగాతెలుస్తోందన్నారు. మనమందరం ఏకమై చంద్రబాబు నాయుడును సీఎంగాగెలిపించడమేలక్ష్యంగాముందుకుసాగుదాంఅంటూ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో లిక్లస్టర్ ఇంచార్జ్ శివయ్య చంద్రశేఖర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రకాష్ రెడ్డి, బూత్ ఇంచార్జ్ కందుల ఓబుల్ రెడ్డి,జిల్లా బి.సిసెల్విభాగఉపాధ్యక్షుడుమురళియాదవ్‌రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి అజ్జగుట్టు రవితేజ రెడ్డి, బూత్ ఇంచార్జ్ఐటీడీపీ ఇంచార్జ్ చిలకల మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

## ఘనంగా మేరీ మట్టి - మేరీ దేశ్ కలశ యాత్ర

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు,క్రీడల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ నెహ్రూ యువ కేంద్ర అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో గ్రామ జ్యోతి సొసైటీ అధ్యక్షురాలు బండపల్లి సుభద్ర ఆధ్వర్యంలో మేరీ మట్టి మేరీ దేశ్ కలశ యాత్రలో భాగంగా మొదటిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ముందుగా అతిథులను ఆహ్వానించి ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గురించితెలియజేశారు. తదుపరి పంచప్రాణ ప్రతిజ్ఞను చేయించి ఐదుమంది మాజీ సైనికులకు ఘనంగా సన్మానించారు. అనంతరం కలశ యాత్ర ప్రారంభించి దేశభక్తినినాదాలుతోకలిసి యాత్ర ప్రారంభ మైంది. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ లక్ష్మీపతి, ఎంపీడీవో భాను ప్రసాద్,ఐసిడిఎస్ సుజాత,ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,ఐటిబిపి డిప్యూటీ కమాండర్ ఆశిష్ కుమార్, వెలుగు భాగ్యలక్ష్మి బ్రహ్మకుమారిస్ పద్మావతి,జాతీయ యువజన కార్యకర్త కొమ్ము జగదీష్ బాబు,పంచాయతీ సర్పంచులు,సచివాలయ సిబ్బంది,ఇండో-టిబెట్ బార్డర్ పోలీస్ వారు పాల్గొని ఎంపీడీవో కార్యాలయం నుంచి టౌన్ బ్యాంక్ సర్కిల్,సిటిఎం రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్ ,జడ్పీ హైస్కూల్ వరకు ర్యాలీగా చేరుకోవడం జరిగింది. అనంతరం కళాశాలను గ్రామజ్యోతి సొసైటీ ప్రెసిడెంట్ సుభద్ర మరియు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ జగదీష్ బాబుకు అందించారుజాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో గ్రామజ్యోతి సొసైటీ సౌజన్య,నెహ్రూ యువ కేంద్ర సభ్యులు టి.జస్వంత్,ఎం.భాను ప్రకాష్,విజయ్ భాస్కర్ పిల్లలు సిబ్బంది పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి సురక్ష



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి సురక్ష శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డుకు రామేశ్వరం వసంతపేట మునిసిపల్ హైస్కూల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం కొరకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరి ఆరోగ్యం పరిరక్షణ కోసమే అని సద్వినియోగం చేసుకుని ప్రజలందరు లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పాతకోట బంగారు రెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, డాక్టర్లు మరియు ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియ శీలక సభ్యుల కిట్లు పంపిణీ కార్యక్రమం

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో జనసేన పార్టీ క్రియ శీలక సభ్యుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధికారి దినేష్ రావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట నియోజ వర్గం లో జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్ కి కానుకగా ఇద్దామని తెలిపారు. క్రియాశీలక కిట్లు పంపిణీ ముఖ్య ఉద్దేశం జనసేన పార్టీ సభ్యత పొందిన ప్రతి జనసేన పార్టీ సైనికుడికి ప్రమాదవశాత్తు ఏమన్నా జరిగిన ఆ సైనికుడికి జనసేన పార్టీ అండగా నిలబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, ముఖరం చాన్, కీర్తన, ఓబులేసు, రెడ్డి రాణి, రాజా, రామ శ్రీనివాస్, సలీం, మండల జనసైనికులు, పాల్గొన్నారు



# జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేయండి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ సిద్ధాంతాలు,ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఉపాధ్యక్షులు మధు బాబు పేర్కొన్నారు.మదనపల్లె పర్యటనకి విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబుని మదనపల్లి పట్టణం,బర్మా వీధి జనసేన పార్టీ కార్యాలయంలో శాలువా,పుష్పగుచ్ఛంతో ఆపార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్ లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ వైకాపా విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, జనసేన పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించాలన్నారు. ఇటీవల కాలంలో శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన ప్రశంసించారు.పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు కష్టపడి పనిచేసి జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు.

# నేడు జగనన్న చెబుదాంకి పాల్గొంటున్న కలెక్టర్ గిరీష పిఎస్

**రామాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరగనున్న జగనన్న చెబుదాం అనే కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్ హాజరవుతున్నట్లుఎంపీడీవోహైదర్ వల్లి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతి నిధులు మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలతో ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. చౌడేపల్లి మండలంలో గురువారం జరిగిన ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. గంగవరానికి చెందిన విశ్వనాథ్ భార్య రమాదేవి(30) భర్తతో గొడవపడి ఐదు నెలల క్రితం చౌడేపల్లి మండలంలోని మిట్టూరు లోని పుట్టి నింటికి వచ్చేసింది. భర్తతో ఏడబాటుగా ఉంటుందని భావించిన విశ్వనాథ్ ఉదయం చౌడేపల్లి మండలం మిట్టూరులోని అత్తగారి ఇంటికి వచ్చాడు. భార్యను కాపురానికి పంపించాలని అత్త, మామలతో గొడవపడ్డాడు. దీంతో విశ్వనాథ్ భార్య రమాదేవి తన భర్త తల్లిదండ్రులను వేధిస్తున్నాడని మనస్థాపం చెంది విషంతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీ కులు బాధితురాలని చికిత్స నిమిత్తం హుటాహుటిన 108 వాహనములు మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోరుకుంటూ ఉంది. గడనపై చౌడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# హౌస్ ఫెడ్ అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తా

– మదనపల్లె హౌస్ ఫెడ్ అధ్యక్షులు ఎం.రామమోహన్ స్పష్టం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ది మదనపల్లి ఇఐఇ సిటిజన్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా ముష్టురు రామమోహన నియమితులయ్యారు.ఈ సంద ర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా తనను నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.పేదలు ఇళ్లు నిర్మిం చుకోడానికి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తామని, అదేవిధంగా ప్రభుత్వం కేటా యించిన ఇళ్ల స్థలాలకు రుణాలు మంజూరు చేస్తామ న్నారు. ఇళ్లు నిర్మించు కోవాలనే నిరుపేద కలలను తమ సంస్థ సాకారం చేస్తుందన్నారు. అంతేకాకుండా సహకార బ్యాంకు అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తానని స్పష్టం చేశారు.తనకు ఈ పదవి దక్కడానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

# శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన చెన్నూరు పడమట వీధిలో వెలిసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు చెన్నూరు శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారికి అభిషేకములు, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటల నుంచి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఐదవ రోజు కూడా వివిధ ఆలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎతున తరలివచ్చారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీదేవి వనవిహారినీ దేవి అలంకారం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాల నిర్వహణలో దేశవ్యాప్తంగా రెండవ మైసూరుగా ఖ్యాతి గడించిన ప్రొద్దుటూరు పట్టణంలో గురువారం ఐదవ రోజు తోటోత్సవం శ్రీదేవి వనవిహారినీ దేవి అలంకారం నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో, పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) ఆలయం, శాస్త్రి నగర్ లోని రుణవిమోచనేశ్వర స్వామి సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయం, సూపర్ బజార్ రోడ్డు లోని చౌడేశ్వరి దేవి ఆలయం, తదితర దసరా ఉత్సవాలు నిర్వహించే ఆలయాలలో ఉదయం తోటోత్సవం, శ్రీదేవి వనవి హారినీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# తిరుపతి చిగురువాడలో భూమి పూజ కార్యక్రమంలో కోడూరు ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** తిరుపతి పట్టణం చిగురువాడ నందు సి. వేణు గోపాలరెడ్డినూతనంగానిర్మిస్తున్న"ప్రణవ్‌పద్మాలయఅల్ట్రా డీలక్స్ రెసిడెన్స్" నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు పీవీ మిథున్ రెడ్డి ,ప్రభుత్వవిప్‌శాసనసభ్యులుకొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట శాసన సభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిరామిరెడ్డిధ్వజారెడ్డి, వైఎస్ఆర్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ముప్పాల మెంబర్ హేమన వర్మ, యతీష్ రెడ్డి,విష్ణు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు అల్లాబకష్



**కడప మేజర్‌న్యూస్ :** కోడూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ తమ్ముడుసయ్యద్ రహమత్ అలీ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు అల్లా బకష్, రైల్వే కోడూరుకాంగ్రెస్ పార్టీ బాధ్యురాలు గోశాల దేవి, హాజరై వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు పృధ్వి, శాంతయ్య,మహిళా కాంగ్రెస్ తాలూకా ప్రెసిడెంట్ రమణమ్మ, పుల్లంపేట మండల అధ్యక్షుడు రమేష్, నూరుల్లా, ఖాదర్ ఖాన్, రఫీక్, పాల్గొన్నారు.

# తన తల్లి జ్ఞాపకార్థం చైతన్య చిన్నారులకు అన్నదానం

– మదనపల్లె ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ రమేష్ రాయల్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నిమ్మనపల్లి మండలం,చల్లవారిపల్లికి చెందిన శాంతమ్మ 5వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మదనపల్లి పట్టణంలోని చైతన్య అనాథ ఆశ్రమంలో చిన్నారులకు ఆమె కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆమె వర్ధంతి రోజున ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం పరిపాటని,ఈ సంవత్సరం అనాధాశ్రమంలో అన్నదానం చేశామన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్న కుటుంబ సభ్యులను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కృష్ణమూర్తి,కల్పన,రమేష్ రాయల్,మాలతి,చార్విక్,వేదిక్,జ్ఞాపిక,అకిరా తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో శ్రీ కృష్ణదేవరాయలకు నివాళులర్పించే తీరిక వైస్సార్ పార్టీ నాయకులకు లేదా?

పులివెందుల టిడిపి సీనియర్ నాయకులు బొల్లు విజయ భాస్కర్, బొల్లు శ్రీనివాస్,తుపాకుల ప్రసాదు,నంబూరు నరసింహులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు వైస్సార్ పార్టీ నాయకులకు తీరిక లేకపోయిందని తెలుగు దేశం పార్టీ నాయ కులే కాదు ప్రజలు కూడా వైకాపా నాయకులను చీదరించుకుం టున్నారని పులివెందుల టిడిపి సీనియర్ నాయకులు బొల్లు విజయ భాస్కర్, బొల్లు శ్రీనివాస్,తుపాకుల ప్రసాదు,నంబూరు నరసిం హులు వైకాపా నాయకుల తీరుపై విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసినటువంటి విలేకరి సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని ఆయన తెలుగుకు ఎంతో ఖ్యాతి తెచ్చారు ఎంతో గొప్ప చక్రవర్తి ఆయన పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి ఆలయ నిర్మాణానికి అలాగే ఇతర ఆలయాల నిర్మాణాలకు ఆయన ఎంతో సహకరించారు.ఆ మహా చక్రవర్తికి జగమంతా నా కుటుంబం అనే వైయస్ కుటుంబం నుంచి వైయస్ అభిషేక్ రెడ్డి, వైయస్ మధు సూదన్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ కుటుంబం నుంచి ఏ ఒక్కరే కానీ ఆయన విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించకపోవడం ఏమిటని తెలుగుదేశం పార్టీ నాయ కులు ప్రశ్నిస్తున్నారు. పార్టీలకతీతంగా నివాళులర్పించాల్సిన వారు ఎందుకు దూరంగా ఉన్నారు. అంటే రాయల వారి సామాజిక వర్గానికి దూరమా వారిపై నమ్మకం లేకపోవడం అని ప్రశ్నిస్తున్నారు.ఈ విష యంపై రాయలవారికి నివాళులర్పించని నాయ కులు సిగ్గుపడాలని పలువురు పేర్కొంటున్నారని టీడీపీ నేతలు చెప్పుకచ్చారు. వైయస్ కుటుంబ సభ్యులు బలిజలను ఏ స్థాయిలో చూస్తున్నారొ అర్థం చేసుకోవచ్చని అన్నారు. అన్ని సక్రమంగా ఉన్నటువంటి తుమ్మలపల్లె సిరిబండి వెళ్లే టప్పుడు ఆ పార్టీ నాయకుడే ఈ మధ్య ప్రమాదవుశాత్తు చనిపోవడం జరిగిందని అలాంటిది పులివెందుల లో పాత మార్గం మూసివేసి ర్యాంపు ఏర్పాటు చేస్తాము అని అనటం సిగ్గుచేటు, అలా ర్యాంపు ఏర్పాటు చేస్తే ఎద్దులు ఎలా ఎక్కుతాయని, అక్కడ ఎక్కేటపుడు ఎదైనా పెద్ద ప్రమాదం జరిగితే ఎవరు దానికి బాధ్యత వహిస్తారని, 20 శాతం ఓటు బ్యాంకు ఉన్నటువంటిబలిజలకుఇంత చిన్నచూపు చూస్తున్న వైకాపా నాయకులు వచ్చే ఎన్నికల్లో తగు బుద్ధి ప్రజలే చెపుతారని, ఇప్పటికైనా వైకాపా నాయకులుఅర్థంచేసుకునిసిరిబండి వెళ్లే పాత రహదారిని అలాగే ఉంచాలని పులివెందుల ప్రజలు కోరుతున్నారనిటీడీపీనేతలుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాలు దోహదం

– మిట్స్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఎం.సి.ఏ విభాగము వారు గురువారం కెరీర్ డెవలప్మెంట్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంటుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకృతి వనం ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి కెరీరుపై శ్రద్ధ వహించడమే కాకుండా ఆరోగ్య విష యాలలో జాగ్రత్తలు వహించాలని,మనం రోజు తీసుకొనేఆహారంలోశ్రద్ధ వహిం చడం ఎంతో ముఖ్య మన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో,వ్యక్తిత్వ వికాసం లో, లక్ష్యాల్లో, సంస్కృతి, విలువలు,విశ్వా సాలు ప్రధాన పాత్ర వహిస్తాయని,ప్రతి ఒక్కరు ఆత్మ విశ్వాసం, మానవ ప్రయత్నం, సాహసం, ధైర్యం, సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం వంటివి విజ యాలను, వైఫల్యాలనునిర్దేశిస్తాయన్నారు. మిల్లెట్స్‌లో ఎన్నో పోషకాలు ఉన్నాయి అని,ఎక్కువగా ఫైబర్, ప్రోటీన్స్ ఉండడంతోపాటు గ్లూటెన్ ఫ్రీ ఫుడ్‌గా ఇది పాపులర్ అని అన్నారు.ఇందులో పిండి పదార్థాలు, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయని,గ్లూటెన్ రహిత శాకాహారి ధాన్యంగా వీటిని చెప్పవచ్చు నన్నారు. ఇందులో ఫాస్పరస్,కాల్షియం కూడా ఎక్కువగా ఉంటాయ న్నారు.విద్యార్థులు వాటిని వాడడం వల్ల మనం ఆరోగ్యాంగా ఉంటామన్నారు. మనం వాడే ఏ ఆహారమైన మనకు అనారోగ్యానికి గురికాకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. పురాతన కాలం నాటి ఈ మిల్లెట్స్ అనారోగ్యానికి కారణమయ్యే రోగాలను దూరంచేస్తాయి.జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, సామలు మొదలైనవి చిరుధా న్యాలుగా వర్గీకరిం చవచ్చు.అయితే వీటిని తినడమే కాదు, సరైన రీతిలో వండటం కూడా ముఖ్యమేనన్నారు.ఈ కార్యక్ర మంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పాత కలెక్టరేట్ ఆధునీకరణ హర్షనీయం

మన్రో విగ్రహం ఏర్పాటు చేయాలి



**కడప సిటీ మేజర్ న్యూస్ :** కడప కల్చరల్ అక్టోబర్ 19: పూర్వం జిల్లా పరిపాలనా కేంద్రంగా వెలు గొందిన పాత కలెక్టరేట్ ను ప్రభుతం ఆధునీకరిం చడం పట్ల రాయలసీమ మన్రో సేవా సమితి అధ్యక్షుడు బిషప్ రెవ డా కె శ్యాముల్ బాబు, దక్షిణ భారత పర్యాటక సంస్థ ప్రధాన కార్యదర్శి జ్యోతి జార్జిలు హర్షం వ్యక్తంచేశారు స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మన్రో చిత్ర పటాన్ని వారు ప్రచురించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం సిద్దవటం జిల్లా కేంద్రంగా ఉండేదని ఆతర్వాత కడప కేంద్రంగా మన్రో పరి పాలన సాగిందన్నారు పాలెగాళ్ల అణచివేత,రైత్వారి విధానం లో మన్రో చేసిన సేవలు ప్రజల మన్ననలు పొందాయని చెప్పారు సీమ ప్రజల అభివృద్ధికి మన్రో ఎంతో కృషి చేశారని చెప్పారు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పాత కలెక్టరేట్ ఆధునీకరించాల్సి ఉండేదని ఆయన లేక పోవడంతో వైఎస్ఆర్ కల కలగానే మిగిలిపోయిందని అన్నారు ఆయన తనయుడు సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్సార్ కలను సాకారం చేస్తూ పాత కలెక్టరేట్ మరమ్మతులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు ఇందులో అధికారుల కృషి ఎంతో ఉందని సిఎం వైఎస్ జగన్ కు, జిల్లా అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు

# జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ మైఫోర్స్ మహేష్



**మదనపల్లి,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ మైఫోర్స్ మహేష్ నియమితుల య్యారు.జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి నేటి వరకు పార్టీలోనే ఉంటూ పార్టీ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైఫల్యా లను ఎప్పటికప్పుడు ఎండగట్టడం ఆయన నైజం.ఇప్పటికే జనసేన పార్టీ రాయలసీమ దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయకర్తగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నాడు.అతను చేసిన సేవా కార్యక్రమాలకుగాను ఓ ప్రముఖ సంస్థ అతనికి డాక్టరేట్ ను ప్రదానం చేసింది.మరోసారి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించడంపై పార్టీ కార్యకర్తలు,నాయకులు హర్షం వ్యక్తం చేశారు.పార్టీ అతనికి ఎటువంటి బాధ్యత అప్పగించిన సమర్ధవంతంగా నిర్వహిస్తాడని పార్టీ కార్యకర్తలు కితాబునిచ్చారు.ఇటీవల మదనపల్లి నియోజకవర్గంలో జనం కోసమే జనసేన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూజనసేన పార్టీ రాష్ట్ర కమిటీలో జనసేన పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీగా (రాష్ట్ర సంయుక్త కార్యదర్శి) నియమించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్,పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్,జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ నాగబాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాన న్నారు.ఎల్లప్పుడూజనసేనపార్టీ సిద్ధాంతాలను,పవన్ కళ్యాణ్ ఆశయా లనుప్రజల్లోకితీసుకెళ్లడమేలక్ష్యంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# పాత పెన్షన్ ఇస్తారా ! గద్దె దిగుతారా ?

పాత పెన్షన్ సాధనకై యూటీఎఫ్ భవన్లో ప్రారంభమైన “ఆమరణ నిరాహార దీక్షలు”




**కడప సిటీ మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తారో ! గద్దె దిగుతారో ! రాష్ట్ర ప్రభుత్వం తేల్చుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సిపిఎస్, జిపిఎస్, విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కడపలోని యుటిఎఫ్ భవన్లో గురువారం ఉదయం ఆమరణ నిరాహార దీక్షలను ప్రారంభించారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ప్రధాన కార్య దర్శి పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షుడు వై.రవి కుమార్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్ దీక్షలో కూర్చున్నారు. దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్య క్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సిఐటియు పట్టణ కార్య దర్శి పి.సుబ్బయ్య లు ప్రారంభించారు.ఈ సంద ర్భంగా బి.మనోహర్, ఎస్.ఓబుల్ రెడ్డి, ఎన్.నాగా ర్జున రెడ్డి లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు శుష్క వాగ్దానాలతో, ఉద్యోగుల అండదండలతో అధికారం లోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి సర్కార్, గద్దెనెక్కగానే ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరిం చడం దుర్మార్గ మన్నారు. తాను అధికారం లోకి వస్తే వారంలోపే రద్దు చేస్తామన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయకపోగా మరో మోసపూరితమైన జిపిఎస్ విధానాన్ని అమలు చేయడం జగన్మోహన్ రెడ్డి సర్కార్ కే చెల్లిందన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీ లను అమలు చేయకపోవడమేనా మీ ప్రభుత్వ విశ్వసనీయత అని ముఖ్యమంత్రిని నిలదీశారు. సిపిఎస్ రద్దుపట్ల హామీ ఇవ్వని అనేక రాష్ట్రాలు సిపిఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుంటే మాట ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాట తప్పడం, మడమ తిప్పడం ఏంటని వారు నిలదీశారు. పాత పెన్షన్ అమలు కోసం మొక్కవోని దీక్షతో పోరు సలుపుతున్న యుటిఎఫ్ ఉద్యమాలకు బాసటగా నిలుస్తామని వారు పేర్కొన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యా యుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తా మని, అధికారంలోకి వచ్చిన వారంలోపే కాంట్రి బ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామని నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నిజమని నమ్మి ఉద్యోగ,ఉపాధ్యా యులునిలువునాదగాపడ్డారని ఆరోపించారు. ఉద్యో గులను అన్ని రకాలుగా వంచించిన ఘనత ఈ ప్రభు త్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. యుటిఎఫ్ జిల్లాకార్యదర్శులుసి.వి.రమణ, కె.చెన్నయ్య, ఎస్. ఎజాస్ అహ్మద్, డి.కృష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్,సిపిఎస్ జిల్లా కో–కన్వీనర్ అయ్యవారు రెడ్డి,అంధఉపాధ్యాయులు పార్థసారథి, నాగ సుబ్బ య్య, మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, శశిరేఖ, మేరీ జయశీల,వివిధమండలాలఅధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్రలో జిల్లా సరిహద్దు వరకు తోడుగా....



**కడప మేజర్ న్యూస్ :** చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ సైకిల్ యాత్ర చేపట్టిన రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు తోడుగా శుక్రవారం జిల్లా సరిహద్దు వరకు ఈ యాత్రలో జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు ఎమ్మెస్ రాజుకు ఆత్మీయ వీడ్కోలు తెలిపారు ప్రజాస్వామ్య పరిరక్షణ చంద్రబాబు కోసం మంగళగిరి వరకు కొనసాగిస్తున్న ఈ యాత్రకు మేము సైతం అంటూ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నపాటి మల్లేష్ సైకిల్ యాత్ర వెంట ఉన్నారు ఈ యాత్ర జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు ఏడవ రోజు ఈ సైకిల్ యాత్ర కడప జిల్లా నుంచి నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించింది ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రామాంజనేయులు, నగర ప్రధాన కార్యదర్శి రాయుడు, ఋషికేశవ, శ్రీనివాసులు, సీమోను తదితరులు పాల్గొన్నారు...

# ఆక్రందన దీక్షలను విజయవంతం చేయండి

– ఎస్టియు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిల చెల్లింపు మరియు సిపియస్ విషయంలో ప్రభుత్వ మొండివైఖరిని నిరసిస్తూ చేపట్టిన ఆక్రందన దీక్షలను విజయవంతం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఈమేరకు పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన ఆక్రందన దీక్షల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులు తమ కుటుంబ సభ్యుల వివా హాలు, గృహనిర్మాణాలు,వైద్యఖర్చుల లాంటి అత్యవసర పనులకు ఉపయోగపడతాయనే భావనతో ప్రతినెల తమ జీతాలనుండి మినహా యించి జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లాంటి వాటిలో పొదుపు చేసుకున్న సొమ్మును తీసుకో వడానికి లోన్లు కొరకు, పదవీవరమణ చెందినవారు తుది చెల్లింపుల కొరకు ధరఖాస్తు చేసుకుని,ఖాతాలలో జమ అవుతాయని నెలల తరబడి, సంవత్సరకాలంగా కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసి, విసిగి పోతున్నార న్నారు.కొందరైతే పెళ్లిల్లు లాంటి కార్యాలను వాయిదా వేసుకున్నారన్నారు.అదే విధంగా పెండింగ్ లో ఉన్న పదకొండో పీఆర్సి బకాయిలు,డిఎ బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు చేయకుండా ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమో ఆలోచించా లన్నారు.కేవలం మన జిల్లాలోనే ఉపాధ్యా యులకు చెల్లించాల్సిన బకాయిలు అన్నీ కలిపి సుమారు రెండు వందల యాభై కోట్లకు పైగా ఉన్నాయన్నారు. అదే రాష్ట్ర వ్యాప్తంగా అయితే రెండువేల కోట్లకు పైగా ఉన్నాయ న్నారు. సెప్టెంబరులోగా అన్ని రకాల ఆర్థిక బకాయిలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని అటకెక్కించార న్నారు. దసరాకు డిఎ ఇస్తామని సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఆచరణకు నోచుకోకపోవడం అన్యాయమన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోరుతూ రేపు శనివారం కడపలోని కలెక్టరేట్ ఎదుట జరిగే ఆక్రందన దీక్షలలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికకమిటీ సభ్యుడు బి.బాలరాజు,సీనియర్ నాయకుడు బి.సుబ్బారెడ్డి, జిల్లానాయకులు విజయభాస్కర్, క్రిష్ణారెడ్డి, సుబ్రమణ్యం, జయ రామిరెడ్డి, వెంకట్రామయ్య, మహబూబ్ షరీఫ్, సుబ్రమణ్యం తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి పెద్దపీట

## ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య,వైద్యం తోపాటు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన స్థానిక మైనార్టీ కాలనీలో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని అలాగే వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న లక్ష్యంతోనే ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.దీనికోసం రైతు భరోసా కేంద్రాలను తీసుకురావడం జరిగిందన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా రైతుకు సంబంధించిన భూమి మట్టి నమూనా మొదలుకొని రైతులకు కావలసిన నాణ్యమైన విత్తనాలు,పురుగు మందులు,వ్యవసాయ పనిముట్లు,ఎరువుల తోపాటు రైతులకు ఏ కాలంలో ఏ పంటలు వేస్తే మంచిదో శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు రైతులకు సూచించడం జరుగుతుందన్నారు.రైతు పంట మొదలుకొని రైతుకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు ప్రభుత్వం అన్ని రకాల సేవలను అందించడం జరుగుతుందన్నారు.ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టడం ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైందన్నారు.అంతే కాకుండా 2 వేల జనాభా కలిగిన గ్రామాలలో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్లు ఏర్పాటు చేసి ప్రజలు బయటికి వెళ్లకుండా వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినికల్ ద్వారా మెరుగైన వైద్యం అందించడం జరుగుతుంద న్నారు.ఇలాంటి గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప సాహసమేనన్నారు.ముఖ్యంగా ఇక్కడ ఉన్న వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన తెలియ జేశారు. గతంలో లాగా కాకుండా విద్యకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం అంతా ఇంత కాదన్నారు.విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహార భోజనంతోపాటు ఉచితంగా పార్టీ పుస్తకాలు,నోట్ బుక్ లు, పెన్నులు,స్కూల్ బ్యాగులు, షూస్ తో సహా ఇవ్వడమే కాకుండా విద్యార్థిని స్కూలుకు పంపిస్తే చాలు ఆ విద్యార్థి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో 15 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుం దన్నారు. అలాగే నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలు తలదన్నేలా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.ఇంతలా ప్రజల కోసం ఆలోచించే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నే అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి,మైనార్టీ నాయకులు కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ భాష,మండల కో ఆప్షన్ నెంబర్ వారిష్,ఎంపీటీసీ, సాధక్ అలీ,ఉప సర్పంచ్ జుమన్,పాఠశాల కమిటీ చైర్మన్ అబ్దుల్ రబ్,హస్రత్,జడ్పిటిసి ముదిరెడ్డి దిలీప్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,వైసీపీ మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,వైసీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్లు సిద్ధిగారి వెంకటసుబ్బయ్య,సౌంట్టం నారాయణరెడ్డి,తుంగ చంద్రశేఖర్ యాదవ్,ఎర్రసాని మోహన్ రెడ్డి,నిరం జన్ రెడ్డి,వైసీపీ నాయకులు రామన చంద్రమోహన్ రెడ్డి,టి.ఎన్ చంద్రా రెడ్డి,పి.సి కేశవ రెడ్డి,పిచ్చయ్య, అధికారులుతహసీల్దార్అలీఖాన్,ఎంపీడీవో సుబ్ర హ్మణ్యంశర్మ,డిఈ మురళి,డాక్టర్ చెన్నారెడ్డి,మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు



# వసంత పేట లోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో పూజలు



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** స్థానిక పట్టణ నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో గురు వారం 40 వ రోజు స్థానిక వసం తపేటలోని రాఘవే ంద్ర స్వామి ఆలయంలో నారాచంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా బయటకు రావాలని పూజలు జరిపించి, బాబు తోనే మేము అంటూ ప్ల కార్డుల (ప్రకటనా పత్రాలు)తో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్య నిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసే వాసమితి కార్యదర్శి గంగుల కృష్ణచైతన్యరెడ్డి, నందమూరి యువసేవా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పై విస్తృత ప్రచారం..



**కమలాపురం మేజర్ న్యూస్ :** బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం పై నియోజకవర్గంలోని కమలాపురం నగర పంచాయతీ 2 వార్డు,14వ వార్డులలో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని కమలాపురం టిడిపి నాయకులు శుక్రవారం నిర్వహించారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరిస్తూవారిమొబైల్నుండి మిస్డ్ కాల్ చేయించారు, ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ దివాకర్ రెడ్డి, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, కడప పార్లమెంట్ టీడీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ భాష,రామయ్య,శంకర్ యాదవ్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ పట్టణ ప్రజలకు తక్కువ ధరకే స్థలాలు...

## - ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణం రూరల్పరిధిలో ఉన్న నూతనంగా ఏర్పాటు చేస్తున్న జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లో తక్కువ ధరకే స్థలాలు అందుబాటులో వున్నాయని, ప్రొద్దుటూరు లోని మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగస్తులు, సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్ర సాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు, మైదుకూరు, జమ్మలమడుగు ఔటర్ రింగ్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ స్మార్ట్ టౌన్ షిప్కిఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎంపిపి శేఖర్ యాదవ్, గోప వరం సర్పంచ్ మోషా, మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లె లక్ష్మీదేవి నాగ రాజు , వైస్ ఛైర్మన్లు బంగారు రెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా లతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనం తరం ఎమ్మెల్యే మీడియా సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ ఎటువంటి వివాదా స్పదం కానీ ప్రభుత్వ భూమిలో జగనన్న స్మార్ట్ స్మార్ట్ టౌన్ షిప్ లేఔట్ ను ఏర్పాటు చేశామని 45 ఎకరాలు వున్న ఈ స్థలంలో ప్రభుత్వం రోడ్డు, డ్రైనేజీ, పార్క్, పుట్ పాత్ వంటి సౌకర్యాలతో సెంటు 5 లక్షల రూపా యలతో అందిస్తున్నామని, 3,4,5 సెంట్ల ప్లాట్లు అందుబాటులో వున్నాయని, నియోజకవర్గ ప్రజలు ఆన్లైన్ లో 10 శాతం బుకింగ్ చేసుకోని మిగిలిన మొత్తాన్ని ఇన్ స్టాల్ మెంట్ లో పే చేసు కునే సదు పాయం ప్రభుత్వం వారు కల్పిస్తున్నారని వివరిం చారు. నివాసానికి అనువైన ప్రాంతమని, ఎవరైనా భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ తర్వాత అమ్ముకుని లాభాలు గడించే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు 484 ప్లాట్లు వున్న ఈ వెంచర్ లో 50 శాతం బుకింగ్ జరిగాయని పేర్కొన్నారు. ఈ స్థలాలు విక్రయించిన మొత్తం కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా)కి వెళ్లి తిరిగి ప్రొద్దుటూరు పట్టణాభివృద్ధికే వినియోగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ గురు మోహన్, క్రిష్ణ సింగ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, భూమిరెడ్డి వం శీధర్ రెడ్డి, పిట్టా బాలాజీ, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, ఎంపీటీసీ భూసం రవి, ఉపసర్పంచ్ రాఘవేంద్ర రెడ్డి, అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ జగనన్న చేదోడు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## నాలుగవ ఏడాది జిల్లాలోని 12.641 మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి 12,64,10,000 జమ - జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** జగనన్న చేదోడు పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు.గురువారం కర్నూలు జిల్లా, ఎమ్మిగ నూరు నుండి "జగనన్న చేదోడు పథకం" నాలుగవ ఏడాది లబ్దిదారుల ఖాతాలోకి జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు, టైలర్లు, రజకులు, నాయీ బ్రాహ్మణులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువనున్న వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి, షాపులున్న రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్లకు ఏడాదికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఇది ఎంతగానో ఉపయో గపడుతుందని ఈ డబ్బు ఇతర అవసరాలకు ఉప యోగించకుండా తమ ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఉపయోగించుకోవాల న్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. జిల్లాలో సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉన్నట్లయితే వెంటనే తమకు దగ్గరలోని సచివాలయాలలో దరఖాస్తులు సమర్పించుకోవాల న్నారు.అనంతరం జగనన్న చేదోడు పథకానికి సంబంధించి వరుసగా నాలుగో ఏడాది జిల్లాలోని 12,641 మందికి 12,64,10,000/- రూపాయల సంబంధించిన మెగా చెక్కును జిల్లా కలెక్టర్, జేసి చేతులమీదగాటైలర్లు, రజకులు, నాయీ బ్రాహ్మ ణులు లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు.



# ధనలక్ష్మి దేవి అలంకారంలో అంకాలమ్మ అమ్మవారు



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణ నడిబొడ్డున వెలసినటు వంటి అంకాలమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలుఅత్యంత వైభవంగా నిర్వహి స్తుండగా ఐదవ రోజు సాయంకాల సమ యాన ధనలక్ష్మి దేవి అలంకా రంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తవాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ధూపదీప నైవేద్యాల తో అనంతరం వైభవంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు దేవి నామస్మరణలతో ఆలయ లో తమ మక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా సాయంకాల సమయాన ధనలక్ష్మి దేవ అలంకారంలో శోభాయమానంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలోని పాలకమండలి సభ్యులు అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.